


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 353 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ మంగళవారం 26 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :353 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA TUE 26 AUGUST 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## ఇది ఆరంభం మాత్రమే

- మెప్మా, ర్యాపిడో భాగస్వామ్యంతో మహిళలకు స్వయం ఉపాధి
- తొమ్మిది నగరాల్లో 1,003 మంది మహిళలకు లబ్ధి
- మూడు నెలల్లోనే రూ.35 లక్షల ఆదాయం ఆర్జన
- సబ్సిడీతో పాటు ఈఎంఐలలో ర్యాపిడో ప్రత్యేక మినహాయింపు
- విజయవాడలో రోజుకు రూ.700 వరకు సంపాదిస్తున్న మహిళలు
- రాబోయే ఏడాదిలో మరో 4,800 మందికి పథకం విస్తరణకు ప్రణాళిక



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని, ర్యాపిడో భాగస్వామ్యంతో అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఈ ప్రస్థానంలో ఒక ఆరంభం మాత్రమేనని మానవ వనరులు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తుందని, వెయ్యి మందికి పైగా మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు**

ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, మెప్మా సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని

వివరాలు 2లో..

## ఉచిత బస్సులకు త్వరలో లైవ్ ట్రాకింగ్...

# బోర్డులు ఏర్పాటు చేయాలి

- ఆర్టీసీపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- బస్సులకు ముందు, వెనుక వైపులా బోర్డులు పెట్టాలని సీఎం ఆదేశం
- పథకం విజయవంతం చేసిన మహిళలకు చంద్రబాబు ధన్యవాదాలు
- ఆర్టీసీలో 100 శాతానికి చేరిన ఆక్యుపెన్సీ రేషియో
- మహిళా ప్రయాణికుల శాతం 40 నుంచి 65 శాతానికి పెరుగుదల




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకానికి మరో కీలకమైన సాంకేతిక హంగు చేరనుంది. ఇకపై మహిళలు బస్టాపుల్లో బస్సుల కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేకుండా, తమ స్మార్ట్‌ఫోన్లలోనే బస్సు ఎక్కడుందో తెలుసుకునేలా 'లైవ్ ట్రాకింగ్' వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు సచివాలయంలో ఆర్టీసీ పనితీరుపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ విధానం అమల్లోకి వస్తే, మహిళలు తమ ప్రయాణ సమయాన్ని కచ్చితంగా ప్లాన్ చేసుకోవడానికి వీలు కలుగుతుందని, ఇది వారి సమయాన్ని ఆదా చేయడమే కాకుండా భద్రతను కూడా పెంచుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.

**ముందుగా గుంటూరులో పైలట్ ప్రాజెక్ట్**

లైవ్ ట్రాకింగ్ విధానాన్ని ఎప్పటి నుంచి అమలు చేస్తారని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించగా, రాబోయే రెండు మూడు రోజుల్లోనే గుంటూరు డిపో పరిధిలో దీనిని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభిస్తామని ఆర్టీసీ అధికారులు బదులిచ్చారు. అక్కడి ఫలితాలను బట్టి, దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని స్త్రీ శక్తి బస్సులకు ఈ సదుపాయాన్ని విస్తరిస్తామని వారు ముఖ్యమంత్రికి వివరించారు. దీనితో పాటు,

వివరాలు 2లో..

## ఎల్‌ఓసీ వద్దకు దూసుకొచ్చిన పాక్ డ్రోన్లు...

### అప్రమత్తమైన భారత బలగాలు



- జమ్మూ కశ్మీర్ సరిహద్దులో పాక్ డ్రోన్ల సంచారం
- రాజౌరీ జిల్లాలోని పలు సెక్టార్లలో డ్రోన్లను గుర్తించిన భద్రతా బలగాలు
- నిఘా కోసమేనని అనుమానిస్తున్న అధికారులు
- కాసేపు చక్కర్లు కొట్టి తిరిగి పాక్ వైపు పయనం
- నియంత్రణ రేఖ వెంబడి భద్రతను కట్టుదిట్టం చేసిన సైన్యం

వివరాలు 2లో..

## కోనసీమకు కేరళ కళ... పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం




- కోనసీమకు రైల్వే లైన్ లేకపోవడం చాలా దురదృష్టకరమన్న మాధవ్
- బాలయోగి హయాంలోనే రైల్వే లైన్‌కు సర్వే జరిగిందని వెల్లడి
- టెంపుల్ టూరిజం అభివృద్ధిపై దేవాదాయశాఖ దృష్టి పెట్టాలని సూచన

పెన్ పవర్ డెస్క్:కోనసీమ ప్రాంతాన్ని పర్యాటకంగా కేరళ తరహాలో అభివృద్ధి చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ స్పష్టం చేశారు. ఈరోజు అమలాపురంలో జరిగిన 'చాయ్ పే చర్చ', పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కోనసీమ సహజ

వివరాలు 2లో..

## సైన్యం చేతిలో పాకిస్థాన్.. ప్రధాని ఓ కీలుబొమ్మ

- పాక్‌లో అప్రకటిత సైనిక పాలనపై సంచలన నివేదిక
- అధికారాన్ని చేజిక్కించుకున్న ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్
- ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వ పాలన అంటూ విశ్లేషణ
- ఎన్నికల్లో రిగ్గింగ్, చట్టసభలు పూర్తిగా నిర్వీర్యం
- తన పదవీకాలాన్ని తానే పొడిగించుకున్న సైన్యాధిపతి
- ప్రధాని, పార్లమెంట్ కేవలం నామమాత్రమేనని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:గతంలో సైనిక పాలకులు రక్తపాతం ద్వారా అధికారాన్ని చేజి క్కించుకోగా, ప్రస్తుత ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఎలాంటి ఆర్భాటం లేకుండానే దానిని సొంతం చేసుకున్నారని ఒక నివే దిక సంచలన విషయాలు వెల్లడించింది.

వివరాలు 2లో..

## ప్రధానిని రాష్ట్రపతి తొలగించగలరా?

### నలుగురు మంత్రుల్ని అరెస్ట్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కూలిపోతుంది

- ప్రధాని, సీఎంల తొలగింపు బిల్లుపై ఒవైసీ తీవ్ర అభ్యంతరం
- దేశంలో పోలీసు రాజ్యం సృష్టించేందుకే ఈ ప్రయత్నమని విమర్శ
- అరెస్టైన నేతలు బీజేపీలో చేరకుండా చట్టం చేయగలరా? అని సవాల్



పెన్ పవర్ డెస్క్:ప్రధానమంత్రిని పదవి నుంచి తొలగించే అధికారం రాష్ట్రపతికి నిజంగా ఉంటుందా? అని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవుల నుంచి తొలగించేందుకు కేంద్రం ప్రతిపాదిస్తున్న బిల్లులను ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఈ ప్రతిపాదిత బిల్లులు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విఘాతం కలిగించేలా ఉన్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రిమండలి సలహా మేరకే రాష్ట్రపతి నడుచుకోవాలని

వివరాలు 2లో..

## అమెరికా 50 శాతం సుంకాలు... నేడు పీఎంవోలో కీలక సమావేశం



- భారత ఎగుమతులపై రెట్టింపు సుంకాలు విధించిన అమెరికా
- బుధవారం నుంచి 50 శాతానికి పెరగనున్న పన్నుల భారం
- ఎగుమతిదారుల కోసం నేడు పీఎంవో ఉన్నతస్థాయి సమావేశం
- రంగాల వారీగా సాయం అందించే ప్రతిపాదనపై ప్రభుత్వ మొగ్గు
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల పరిరక్షణే ప్రధాన లక్ష్యం

పెన్ పవర్ డెస్క్:భారతదేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను రెట్టింపు చేసింది. ఈ నూతన సుంకాలు ఈ బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఎగుమతిదారులకు అండగా నిలిచేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంపై చర్చించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) రేపు, అంటే ఆగస్టు 26న, ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది. అమెరికా మార్కెట్లోకి వెళ్లే భారతీయ వస్తువులపై ప్రస్తుతం ఉన్న 25 శాతం సుంకాన్ని 50 శాతానికి పెంచుతున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది. ఇదివరకే ఉన్న సుంకాలను భరించలేక, లాభాలు తగ్గిపోయి అంతర్జాతీయ మార్కెట్లో పోటీపడలేకపోతున్నామని ఎగుమతిదారులు వాణిజ్య మంత్రిత్వ శాఖకు విన్నవించారు. ఇప్పుడు ఈ భారం రెట్టింపు కావడంతో వారి పరిస్థితి మరింత

వివరాలు 2లో..

## ఆ విషయంలో అంబటి రాంబాబుకు ఆస్కార్ ఇవ్వొచ్చు

- పోలవరంపై చర్చకు రావాలని అంబటి సవాల్ విసరడం సిగ్గుచేటన్న నిమ్మల
- అబద్ధాలు చెప్పడంలో అంబటికి ఆస్కార్ ఇవ్వొచ్చని వ్యాఖ్య
- మంత్రిగా పని చేసినా ప్రాజెక్టుపై అంబటికి అవగాహన లేదని విమర్శ



పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు అబద్ధాలు చెప్పడంలో దిట్ట అని, ఆయనకు ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమా అంటూ అంబటి విసిరిన సవాల్‌పై ఆయన ఘాటుగా స్పందించారు. ప్రాజెక్టును పూర్తి చేయకుండా చేతులెత్తేసిన వ్యక్తి ఇప్పుడు చర్చకు

వివరాలు 2లో..

## ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్...



- రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభం
- విజయవాడలో ఇంటింటికీ వెళ్లి కార్డులు అందజేసిన మంత్రి నాదెండ్ల మనోహర్
- మొత్తం 4.42 కోట్ల మంది లబ్ధిదారులకు కొత్త కార్డులు
- సెప్టెంబర్ 15 నాటికి పంపిణీ పూర్తి చేయాలని లక్ష్యం
- క్యూఆర్ కోడ్ స్కాన్‌తో పారదర్శకత, ఎక్కడైనా రేషన్ పొందే సౌకర్యం
- సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నంబర్ 1967 ఏర్పాటు

వివరాలు 2లో..

## గతంలో ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన ధృవపత్రాలను ఇప్పుడు కాదనడం వారిని అవమానించడమే!




- దివ్యాంగుల పెన్షన్లను అడ్డగోలుగా తొలగిస్తున్నారంటూ అప్పిరెడ్డి మండిపాటు
- ప్రభుత్వం అత్యంత కర్కశంగా వ్యవహరిస్తోందని విమర్శ
- తొలగించిన పెన్షన్లను వెంటనే పునరుద్ధరించకపోతే ఉద్యమిస్తామని హెచ్చరిక

వివరాలు 2లో..

## మండలానికో 'జన ఔషధి' స్టోర్... బీసీ యువతకు ఉపాధి

- వైద్య రంగంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- అధికారులకు కీలక ఆదేశాలు
- ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా విస్తరణ
- ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ప్రణాళిక
- కుప్పంలో 45 రోజుల్లో ఉచిత వైద్య పరీక్షల పైలట్ ప్రాజెక్టు పూర్తికి ఆదేశం
- యోగా, నేచరోపతి ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు, యూనివర్సిటీ ఏర్పాటు యోచన



పెన్ పవర్ డెస్క్: రాష్ట్రంలో వైద్య సదుపాయాలు మెరుగుపంచడం, ఆరోగ్య బీమాలో మార్పులు, కొత్త వైద్య కళాశాలలు, ఉచితంగా వైద్య పరీక్షలు, యోగా-నేచురోపతి అభివృద్ధి వంటి అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. పేదలపై భారం తగ్గేలా ప్రతీ మండలంలో జనరిక్ ఔషధాలు లభించేలా చూడాలని

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# స్థానిక యుద్ధంలో కారు స్పీడ్ అందుకోలేదా? బ్రేకులు తప్పవా?

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంత మేరకు విజయం సాధిస్తుందన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాలలో హాట్ టాపిక్ గా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు కావస్తుంది. ఈ రెండేళ్ల పాలనపై కాంగ్రెస్ పనితీరుపై ప్రజలు ఎలా ఆలోచిస్తున్నారన్న విషయం ఈ ఎన్నికల ద్వారా స్పష్టమవుతుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు ఒక అడ్వాంటేజీ ఉంది. అదేమంటే అధికారంలో ఉండటంతో బలం, బలగానికి సంబంధించి మాత్రమే కాకుండా అన్ని విషయాల్లో అది ముందుకు వెళ్లే అవకాశముంది. కానీ బీఆర్ఎస్ విషయంలో అలా చూడలేం. గత రెండేళ్లుగా బీఆర్ఎస్ ప్రతిపక్షంగా పెద్దగా సక్సెస్ ఫుల్ గా పనిచేయలేదన్న విమర్శలు బాగా వినిపిస్తున్నాయి.

**ఫామ్ హౌస్ కే పరిమితమయి...**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల్లో ఓటమి పాలయిన నాటి నుంచి ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు. ఆయన అప్పుడప్పుడు జనంలోకి వచ్చినా అది పార్లమెంటు ఎన్నికల సందర్భంగానే. ఇక గులాబీ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు జరిగి కొన్నినెలలు గడిచాయి. వరంగల్ లో జరిగిన భారీ బహిరంగ సభలో ఇకపై జనంలోనే ఉంటానని కేసీఆర్ చెప్పారు. ఏప్రిల్ లో జరిగిన ఈ బహిరంగ సభ తర్వాత కేసీఆర్ జనంలోకి వచ్చింది లేదు. ఎక్కడా కార్యక్రమాల్లో పాల్గొనింది లేదు. ఆయన చెప్పిన మాట మీద నిలబడడు అనడానికి ఇది ఉదాహరణ అని పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. సిల్వర్ జూబ్లీ సభ జరిగిన తర్వాత ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ అధినేత గళం విప్పకపోవడాన్నికూడా కొందరు తప్పుపడుతున్నారు.

**రెండుగా చీలడంతో...**

ఇక అదేసమయంలో బీఆర్ఎస్ లోనూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితల మధ్య ఆధిపత్య పోరు కూడా ప్రజల్లో పార్టీని పలుచన చేసింది. పార్టీ క్యాడర్ లోనూ అయోమయం నెలకొంది. ఎవరు అవునన్నా, కాదన్నా పార్టీలో రెండు గ్రూపులు అయితే ఉన్నాయన్నది కవిత రాస్తున్న లేఖల ద్వారా బయటపడుతుండటంతో నవ్వులపాలయింది కారు పార్టీ. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాన్ని ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలనుకున్నా ముందు ఫ్యామిలీ సర్కస్ మాటేమిటని ప్రత్యర్థులు ప్రశ్నించే అవకాశముంది. అలాగే ఇప్పుడు రెండు గ్రూపులు కారు పార్టీలో బహిరంగంగా సవాళ్లు విసురుకుంటుండటంతో క్యాడర్ లో కూడా నిరుత్సాహం నెలకొంది. ఈ పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కారు ఎలా ముందుకు వెళుతుందన్నది చూడాల్సి ఉంది. స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ వెళ్లినా ఫలితం ఎంత మేరకు కనిపిస్తుందన్నది ఆ పార్టీ నేతలకు మింగుడపడటం లేదు.

### ఉచిత బస్సులకు త్వరలో లైవ్ ట్రాకింగ్...

# బోర్డులు ఏర్పాటు చేయాలి

- మొదటి పేజి తరువాయి

స్త్రీ శక్తి పథకం కింద నడుస్తున్న 8,458 బస్సులకు స్పష్టంగా కనిపించేలా ముందు, వెనుక భాగాల్లో ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలని కూడా సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు సంయమనంతో వ్యవహరించాలని ఆర్టీసీ సిబ్బందికి ఆయన సూచించారు.

**పథకం గ్రాండ్ సక్సెస్.. మహిళలకు సీఎం ధన్యవాదాలు**

'స్త్రీ శక్తి' పథకం అమలుపై ముఖ్యమంత్రి ఆరా తీయగా, ఇది అద్భుతమైన విజయం సాధించిందని అధికారులు తెలిపారు. పథకం ప్రారంభానికి ముందు ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో 68 నుంచి 70 శాతం మధ్య ఉండేదని, ఇప్పుడు రాష్ట్రంలోని 60 డిపోల పరిధిలో బస్సులు 100 శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని వివరించారు. మహిళా ప్రయాణికుల సంఖ్య 40 శాతం నుంచి ఏకంగా 65 శాతానికి పెరిగిందని గణాంకాలతో సహా తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర మహిళలు ఎంతో చైతన్యవంతులని, ప్రభుత్వ పథకాలను బాధ్యతాయుతంగా సద్వినియోగం చేసుకుంటున్నారని ప్రశంసించారు. "రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని, అవసరమైతేనే ప్రయాణాలు చేస్తూ మహిళలు ప్రభుత్వానికి సహకరిస్తున్నారు. వారి సహకారంతోనే ఈ పథకం ఇంత పెద్ద విజయం సాధించింది. వారందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని అన్నారు. గతంలో డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తే, ఇప్పుడు స్త్రీ శక్తి ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చామని పేర్కొన్నారు. ఈ పథకం వల్ల విద్యార్థినులు, మహిళలకు బస్ పాసుల కోసం క్యూ లైన్లలో నిలబడే శ్రమ తప్పిందని, ఆర్టీసీలో సురక్షితమైన ప్రయాణం అందుబాటులోకి వచ్చిందని చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. సమీక్షలో భాగంగా ఆర్టిక్యులేటెడ్ ఈ-బస్సుల గురించి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

## సైన్యం చేతిలో పాకిస్థాన్.. ప్రధాని ఓ కీలుబొమ్మే

- మొదటి పేజి తరువాయి

ఆయన ప్రజాస్వామ్య ముసుగులో ఆధునిక నియంతృత్వాన్ని పరిపూర్ణం చేశారని పేర్కొంది. పౌర ప్రభుత్వాన్ని కీలుబొమ్మగా మార్చి, దేశంలో అప్రకటిత సైనిక పాలన సాగిస్తున్నారని జియోపొలిటికల్ విశ్లేషకుడు మాటియో బియాంచి 'యూరోపియన్ టైమ్స్'లో రాసిన కథనంలో విశ్లేషించారు.

మాటియో బియాంచి కథనం ప్రకారం, 2022 నవంబర్‌లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అసిమ్ మునీర్ వ్యూహాత్మకంగా పాకిస్థాన్‌లోని ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పీటీఐ పార్టీని అధికారంలోకి రాకుండా అడ్డుకునే లక్ష్యంతో 2024 సాధారణ ఎన్నికలను పాక్ చరిత్రలోనే అత్యంత అనుమానాస్పదంగా నిర్వహించారు. సైన్యం చెప్పినట్లు నడుచుకునే విధేయులైన రాజకీయ నాయకులను అధికారంలో కూర్చోబెట్టారు. దీంతో, దేశ పార్లమెంట్ సైనిక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసే ఒక కమిటీగా మారిపోయిందని ఆయన పేర్కొన్నారు. అధికార పీఠంపై షరీఫ్‌లు, భుట్టో-జర్దారీ కుటుంబాలు ఉన్నప్పటికీ, వారు కేవలం సైనిక పాలనకు పౌర ముసుగు వేయడానికే పరిమితమయ్యారని బియాంచి విశ్లేషించారు. నిజమైన అధికారం మొత్తం మునీర్ చేతుల్లోనే ఉందని, దేశంలో కీలక నిర్ణయాలన్నీ సైనిక ప్రధాన కార్యాలయంలోనే తీసుకుంటారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవహారాలను సైతం పౌర ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా, నేరుగా సైన్యం నియంత్రణలో ఉండే 'స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫెసిలిటేషన్ కౌన్సిల్' (ఎస్ఐఎఫ్‌సీ) ద్వారా నడిపిస్తున్నారని వివరించారు. మునీర్ తన అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకు అనేక చర్యలు తీసుకున్నారని ఆ నివేదిక తెలిపింది. 2025 మే నెలలో ఆయనకు 'ఫీల్డ్ మార్షల్' హోదా కల్పించారు. పాక్ సైన్యంలో పనిచేస్తున్న ఏ చీఫ్‌కు ఇప్పటివరకు ఈ హోదా దక్కలేదు. అంతేకాకుండా, దేశ రెండో అత్యున్నత సైనిక పురస్కారం 'హిలాల్-ఎ-జురత్'ను కూడా ఆయనే స్వీకరించారు. ఆర్మీ చీఫ్‌కు పైఅధికారి ఎవరూ ఉండనందున, ఇది తనకు తాను ఇచ్చుకున్న బహుమతి లాంటిదని బియాంచి అభిప్రాయపడ్డారు. ఇక 2024 నవంబర్‌లో, తన మూడేళ్ల పదవీకాలాన్ని ఐదేళ్లకు పొడిగిస్తూ పార్లమెంట్‌లో ఒక బిల్లును ఎలాంటి చర్చ లేకుండానే ఆమోదింపజేశారు. ప్రజాస్వామ్య ముసుగును కాపాడుతూనే, ఎన్నికలు, పార్లమెంట్, న్యాయవ్యవస్థ వంటి వ్యవస్థలను లోపల డొల్లగా మార్చారని ఆ నివేదిక పేర్కొంది. ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఒక దేశాధినేతగా కాకుండా, మునీర్ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని మాటియో బియాంచి తన కథనంలో ముగించారు.

# మండలానికో 'జన ఔషధి' స్టోర్... బీసీ యువతకు ఉపాధి

- మొదటి పేజి తరువాయి

భావిస్తున్న ముఖ్యమంత్రి... దీనికి సంబంధించి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సోమవారం సచివాలయంలో జరిగిన సమీక్షలో కీలక నిర్ణయం తీసుకున్నారు. జనఔషధి స్టోర్లు పెట్టేందుకు బీసీ కార్పొరేషన్ నుంచి పెద్దఎత్తున వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే వాటికి అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో పేదలకు తక్కువ ధరకే మెడిసిన్స్ లభించడమే కాకుండా, బీసీ యువతకు విస్తృతంగా ఉపాధి లభించేందుకు మార్గం సుగమం అయ్యింది.

**రూ.25 లక్షల వరకు వైద్య బీమాపై కసరత్తు**

ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.25 లక్షల వరకు వైద్య బీమా అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు. ప్రస్తుతం ఉన్న విధానం ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు మాత్రమే లబ్ది కలుగుతుండగా, దీనిని 1.63 కోట్ల కుటుంబాలకు వర్తించేలా మార్పులు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇది అమలైతే 5.02 కోట్ల మందికి ప్రయోజనం కలుగుతుందని అధికారులు తెలిపారు.

**ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి**

ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. మార్కాపురం, మదనపల్లి, పులివెందుల, ఆదోనిలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల పురోగతిపైనా చర్చించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి వెయ్యి మంది జనాభాకు 2.24 బెడ్స్ ఉండగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నిర్దేశకాల ప్రకారం 3 బెడ్లు ఉండాలని సూచించిందని అన్నారు. దీనిప్రకారం రాష్ట్రంలో మరో 12,756 పడకలు అందుబాటులోకి తేవాల్సి ఉందని.... దీనిపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ఆరోగ్య సూత్రాలు పాటించేలా అవగాహన**

వివిధ వ్యాధులతో చికిత్స పొందేందుకు ఆసుపలకు రావడం కన్నా... అనారోగ్యం పాలవ్వకుండా ముందగానే జాగ్రత్తపడేలా, ప్రజలంతా ఆరోగ్య సూత్రాలు పాటించేలా అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇందుకోసం యోగా, నేచురోపతిని ప్రమోట్ చేసేలా 'యోగా ప్రచార పరిషత్' ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 3 రీజనల్ స్టడీ సెంటర్లలో 64 మంది సభ్యులను నియమించేందుకు అనుమతించారు. అమరావతి పరిధిలో నేచురోపతి యూనివర్సిటీ ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు

**45 రోజుల్లోగా కుప్పంలో ఉచిత వైద్య పరీక్షలు**

రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందించే క్రమంలో తలపెట్టిన ఉచిత వైద్య పరీక్షల పైలెట్ ప్రాజెక్టును కుప్పం నియోజకవర్గంలో 45 రోజుల్లోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, శాంతిపురం, రామకుప్పంతో పాటు మరిన్ని ల్యాబ్ టెస్టింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, అలాగే శాంపిల్ కలెక్షన్ టీమ్‌లు పెంచాలని స్పష్టం చేశారు.

**ప్రతీ గ్రామానికి 'ఆరోగ్య రథం'**

'ఆరోగ్యం రథం'తో ప్రతీ పల్లెలోనూ మొబైల్ వైద్యసేవలు అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 108 వాహనాల సిబ్బందికి యూనిఫామ్ అమలు చేయాలని నిర్దేశించారు. మరోవైపు ఎన్టీఆర్ బేబీ కిట్స్ పథకాన్ని అమలు చేసేందుకు అధికారులు తీసుకొచ్చిన పలురకాల కిట్స్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. బేబీ కిట్స్ పథకం త్వరలోనే అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**మోడల్ ఇంక్లూజివ్ సిటీగా అమరావతి**

పెర్కిన్స్ ఇండియా - ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ భాగస్వామ్యంతో అమరావతిలో 'మోడల్ ఇన్‌క్లూజివ్ సిటీ' ఏర్పాటుకు ముందుకొచ్చాయి. దీనిపై ఆ సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర విద్య, సమాన హక్కులు, అందరికీ అందుబాటులో మౌలిక వసతులను సృష్టించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. బారియర్ ఫ్రీ పబ్లిక్ ప్లేస్, ఇన్‌క్లూజివ్ రోడ్ డిజైన్, అందరికీ అందుబాటులో ఉండేలా ప్రజా రవాణా సౌకర్యాలు రూపకల్పన, డిజిటల్ స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ మోడల్ స్కూల్ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రతి పిల్లవాడు తన సహచరులతో సమానంగా నేర్చుకునే వాతావరణం కల్పించడం, ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు వంటివి చేస్తామని చెప్పారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో రావాలని సూచించారు.

# ఎల్ఓసీ వద్దకు దూసుకొచ్చిన పాక్ డ్రోన్లు...

జమ్మూ కశ్మీర్ సరిహద్దులో మరోసారి కలకలం రేగింది. పాకిస్థాన్‌కు చెందిన సుమారు అరడజను డ్రోన్లు నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వద్ద కనిపించడంతో భారత బలగాలు అప్రమత్తం అయ్యాయి. నిఘా కోసమే పాకిస్థాన్ ఈ డ్రోన్లను పంపి ఉంటుందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి.

అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, ఆగస్టు 24, ఆదివారం రాత్రి రాజౌరీ జిల్లాలోని సుందర్‌బనీ, కనుయియాన్, బల్జరోయి సెక్టార్లలో ఈ డ్రోన్ల కదలికలను గుర్తించారు. పాకిస్థాన్ నుంచి వచ్చిన ఈ డ్రోన్లు ఎల్ఓసీ వద్ద కొద్దిసేపు గాల్లో చక్కర్లు కొట్టి తిరిగి పాక్ వైపు వెళ్లిపోయినట్లు భద్రతా సిబ్బంది తెలిపారు.

ఈ డ్రోన్లను నిఘా లేదా కీలక సమాచార సేకరణ కోసం పంపి ఉంటారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. అయితే, వీటి ద్వారా ఆయుధాలు గానీ, ఇతర పేలుడు పదార్థాలు గానీ జారవిడిచినట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఘటనతో అప్రమత్తమైన భారత సైన్యం, సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) వెంటనే రంగంలోకి దిగాయి. సరిహద్దు వెంబడి గస్తీని, నిఘాను మరింత కట్టుదిట్టం చేశాయి. గతంలోనూ పాకిస్థాన్ వైపు నుంచి ఇలాంటి డ్రోన్ల చొరబాట్లు జరిగిన సందర్భాలున్నాయి. సరిహద్దుల్లో ఉగ్రవాదుల కదలికలు, భారత సైనిక స్థావరాల సమాచారం తెలుసుకునేందుకే పాక్ ఈ చర్యలకు పాల్పడుతోందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ తాజా ఘటనతో ఇరు దేశాల మధ్య సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్...

రాష్ట్రంలో కొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం విజయవాడ, పెనమలూరు ప్రాంతాల్లో స్వయంగా ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు కార్డులను అందజేసి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.42 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ స్మార్ట్ కార్డులను అందించనున్నట్లు ఆయన వెల్లడించారు.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 15వ తేదీలోగా రాష్ట్రంలోని ప్రతి లబ్ధిదారుని ఇంటికి స్మార్ట్ కార్డును చేర్చేలా లక్ష్యం నిర్దేశించుకున్నామని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో 5.90 లక్షల మందికి, కృష్ణా జిల్లాలో 5.17 లక్షల మందికి ఈ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కొత్త కార్డుల ద్వారా లబ్ధిదారులు రాష్ట్రంలోని ఏ చౌకధరల దుకాణంలోనైనా రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ స్మార్ట్ కార్డులో ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు ఎప్పుడు, ఎక్కడ సరుకులు తీసుకున్నాడనే సమాచారం నేరుగా ప్రభుత్వానికి చేరుతుందని, దీనివల్ల పంపిణీ వ్యవస్థలో పూర్తి పారదర్శకత సాధ్యమవుతుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 29 వేల రేషన్ దుకాణాల ద్వారా ప్రజల అవసరాలకు అనుగుణంగా కందిపప్పు, పామాయిల్, గోధుమలు వంటివి సరఫరా చేస్తున్నామని, ఇందుకోసం పీఓఎస్ మిషన్లను కూడా అప్‌గ్రేడ్ చేశామని అన్నారు. గిరిజన, మారుమూల ప్రాంతాల ప్రజల సౌకర్యం కోసం సబ్-రేషన్ డిపోల ఏర్పాటుపై ముఖ్యమంత్రితో చర్చిస్తున్నట్లు తెలిపారు. కార్డులో పేర్ల మార్పులు, చేర్పుల కోసం స్థానిక గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఏవైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నంబర్ 1967కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడే ప్రసాద్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రధానిని రాష్ట్రపతి తొలగించగలరా?

### నలుగురు మంత్రుల్ని అరెస్ట్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కూలిపోతుంది

- మొదటి పేజి తరువాయి

రాజ్యాంగం స్పష్టంగా చెబుతోందని ఒవైసీ గుర్తుచేశారు. అలాంటప్పుడు, దానికి విరుద్ధంగా ప్రధానిని తొలగించే అధికారాన్ని రాష్ట్రపతికి ఎలా కట్టబెడతారని ఆయన నిలదీశారు. ఏ రాష్ట్రపతి అయినా ప్రధానమంత్రిని రాజీనామా చేయించగలరా? అని పీటీఐతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. ఈ బిల్లుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కూడా కేంద్రం హరిస్తుందని ఒవైసీ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తలచుకుంటే ఏ రాష్ట్రంలోనైనా నలుగురైదుగురు మంత్రులను అరెస్టు చేయగలదని, అలా జరిగితే ఆ రాష్ట్ర ప్రభుత్వం సులభంగా కూలిపోతుందని ఆయన అన్నారు. "ఇక రాష్ట్రాలకు స్వేచ్ఛ ఎక్కడ ఉంటుంది? అంతా మీ నియంత్రణలోనే ఉంటుంది కదా" అని కేంద్రంపై మండిపడ్డారు. ఈ బిల్లుల ద్వారా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో పోలీసు రాజ్యాన్ని సృష్టించాలని చూస్తోందని ఆయన విమర్శించారు. ఇది రాజ్యాంగంలోని అధికారాల విభజన సూత్రానికి విరుద్ధమని, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను అస్థిరపరిచే ప్రయత్నమని దుయ్యబట్టారు. బీజేపీకి నిజంగా నైతిక విలువలపై నమ్మకం ఉంటే, అరెస్ట్ అయిన నాయకులు తమ పార్టీలో చేరకుండా ఒక చట్టం తీసుకురావాలని ఆయన సవాల్ విసిరారు.

# ఇది ఆరంభం మాత్రమే

- మొదటి పేజి తరువాయి

మహిళలు స్వయం ఉపాధి మార్గంలో దూసుకెళుతున్నారు. 'ఒక కుటుంబం - ఒక వ్యాపారవేత్త' అనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన స్ఫూర్తితో ఈ ఏడాది మార్చి 8న ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా మెప్మా, డ్వాక్రా సంఘాల ద్వారా అర్హులైన మహిళలకు బ్యాంకుల నుంచి రుణ సౌకర్యం కల్పించి ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఆటోలను అందించారు. తొలి దశలో భాగంగా విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, గుంటూరు సహా తొమ్మిది నగరాల్లో 1,003 కుటుంబాలకు వాహనాలు అందజేశారు. ఈ పథకంలో భాగంగా ర్యాపిడో సైతం తన వంతు సహకారం అందించింది. కొత్తగా చేరిన మహిళా డ్రైవర్లకు మూడు నుంచి నాలుగు నెలల వరకు ప్లాట్‌ఫామ్ ఫీజులో మినహాయింపు ఇవ్వడంతో పాటు, తొలి ఏడాది పాటు వారి ఈఎంఐలో నెలకు రూ.1,000 అందిస్తోంది. ప్రభుత్వం కూడా స్కూటర్‌కు రూ.12,300, ఆటోకు రూ.36,000 వరకు సబ్సిడీ ఇస్తుండటంతో మహిళలపై ఆర్థిక భారం తగ్గింది.

**మూడు నెలల్లోనే అద్భుత ఫలితాలు**

ఈ పథకం ద్వారా ర్యాపిడోలో చేరిన మహిళలు కేవలం మూడు నెలల కాలంలో (మే, జూన్, జూలై) 45 వేల రైడ్లు పూర్తి చేసి సుమారు రూ.35 లక్షల ఆదాయం సంపాదించారు. విజయవాడకు చెందిన గ్లోరీ మంజు, మాధవి, భవాని

వంటి ఎందరో మహిళలు ఈ పథకంతో నెలకు రూ.10,000 నుంచి రూ.16,000 వరకు సంపాదిస్తూ తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. ఇంటి పనులు ముగించుకుని మిగిలిన సమయంలో పనిచేస్తూ ఆర్థిక స్వాతంత్ర్యం పొందడం ఎంతో ఆనందాన్నిస్తోందని వారు చెబుతున్నారు. ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, వచ్చే ఏడాదిలో మరో 4,800 మంది మహిళలకు ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# గతంలో ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన ధృవపత్రాలను ఇప్పుడు కాదనడం వారిని అవమానించడమే!

రాష్ట్రంలో దివ్యాంగుల పెన్షన్లను అడ్డగోలుగా తొలగిస్తున్నారంటూ కూటమి ప్రభుత్వంపై వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మండిపడ్డారు. లక్షకు పైగా పెన్షన్లు రద్దు చేసి ప్రభుత్వం తన కర్కశత్వాన్ని చాటుకుందని ఆయన ఆరోపించారు. తొలగించిన పెన్షన్లను తక్షణమే పునరుద్ధరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దివ్యాంగుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడం దారుణమని అప్పిరెడ్డి అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడైనా ఇంత పెద్ద సంఖ్యలో పెన్షన్లు తొలగించారా? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు సర్కార్ మానసిక వైకల్యంతో బాధపడుతోందని... అందుకే లక్షలాది మంది దివ్యాంగుల ఉసురు తీస్తున్నారని ఆయన విమర్శించారు. పల్నాడు జిల్లాలో పెన్షన్ కోల్పోయిన రామలింగారెడ్డి మరణాన్ని ప్రభుత్వ హత్యగా పరిగణిస్తున్నామని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. లక్షల కోట్ల రూపాయల అప్పులు చేస్తున్న ప్రభుత్వం, కనీసం దివ్యాంగులకు పెన్షన్లు కూడా ఇవ్వలేకపోతోందని అప్పిరెడ్డి దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్కరికైనా కొత్తగా పెన్షన్ ఇచ్చారా? కనీసం నడవలేని స్థితిలో ఉన్నవారికి కూడా పెన్షన్లు ఎలా తొలగించగలిగారు? అని నిలదీశారు. గతంలో దివ్యాంగులకు ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన ధృవపత్రాలను ఇప్పుడు కాదనడం ఆ వైద్యులను అవమానించడమేనని అన్నారు. మూడు హెలికాప్టర్లలో తిరిగే ప్రభుత్వ పెద్దలకు పేదల కష్టాలు కనిపించడం లేదని అన్నారు. దివ్యాంగులను ఆదుకునేందుకు తమ పార్టీ నాయకురాలు ఉషశ్రీ చరణ్ ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకోవడం అన్యాయమని అన్నారు. కులాలు, మతాలు, రాజకీయాలు చూసి పెన్షన్లను నిలిపివేయడం దుర్మార్గమని, ఈ విధానాన్ని వెంటనే మార్చుకోవాలని ఆయన హితవు పలికారు.

## కోనసీమకు కేరళ కళ... పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం

- మొదటి పేజి తరువాయి

సౌందర్యాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కోనసీమకు ఇప్పటికీ రైల్వే లైన్ సౌకర్యం లేకపోవడం అత్యంత దురదృష్టకరమని మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగి ఉన్న సమయంలోనే రైల్వే లైన్ కోసం సర్వే జరిగిందని ఆయన గుర్తుచేశారు. కొంకణ్ రైల్వే తరహాలో ఇక్కడ కూడా అభివృద్ధి పనులు చేపడితే ఈ ప్రాంతం అన్ని విధాలా ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. అలాగే, రాష్ట్రంలో టెంపుల్ టూరిజం అభివృద్ధిపై దేవాదాయ శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని మాధవ్ సూచించారు. దేశ ప్రజలంతా 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యం దిశగా అడుగులు వేయాలని, స్వదేశీ వస్తువుల కొనుగోలును ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆటో కార్మికులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ దిశగా ఇప్పటికే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన భరోసా ఇచ్చారు.

## ఆ విషయంలో అంబటి రాంబాబుకు ఆస్కార్ ఇవ్వొచ్చు

- మొదటి పేజి తరువాయి

పిలవడం సిగ్గుచేటని విమర్శించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు. "జలవనరుల శాఖ మంత్రిగా పనిచేసినప్పటికీ అంబటికి పోలవరం ప్రాజెక్టుపై కనీస అవగాహన కూడా లేదు. మా పార్టీలోని సాధారణ కార్యకర్తలకు ఉన్న పరిజ్ఞానం కూడా ఆయనకు కొరవడింది" అని వ్యాఖ్యానించారు.

గత వైసీపీ ప్రభుత్వ అసమర్థ విధానాల వల్లే పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని నిమ్మల రామానాయుడు ఆరోపించారు. "ఆనాడు వారు చేసిన పాపం వల్ల ఈరోజు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. ఈ నష్టానికి వారే పూర్తి బాధ్యత వహించాలి" అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో తమ ఉనికిని కాపాడుకోవడం కోసమే వైసీపీ నేతలు నిరాధారమైన సవాళ్లు విసురుతున్నారని ఆయన విమర్శించారు.

## అమెరికా 50 శాతం సుంకాలు... నేడు పీఎంవోలో కీలక సమావేశం

- మొదటి పేజి తరువాయి

ఆందోళనకరంగా మారింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి అధ్యక్షత వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎగుమతిదారులకు ఊరట కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ సమావేశంలో చర్చిస్తారు. కరోనా సమయంలో ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ తరహాలో ఒక పథకాన్ని తీసుకురావాలని ఎగుమతిదారులు కోరుతున్నారు. అయితే, అందరికీ ఒకే తరహా సాయం అందించడం కంటే, తీవ్రంగా నష్టపోతున్న కొన్ని ప్రత్యేక రంగాలను గుర్తించి వాటికి నేరుగా సాయం చేయడమే మేలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. క్లస్టర్ల వారీగా వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ ఏర్పాటు చేసే ఆలోచన కూడా పరిశీలనలో ఉంది.

"చిన్న సంస్థలకు ఆస్తుల హామీతో కూడిన రుణ సదుపాయాలు కల్పిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని మైక్రో పరిశ్రమల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు" అని ఓ అధికారి తెలిపారు. విదేశీ మార్కెట్లలో వచ్చే మార్పుల వల్ల ఎక్కువగా నష్టపోయే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. మంగళవారం జరగనున్న సమావేశంలో భారత ప్రభుత్వం తీసుకోబోయే సహాయక చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు



# వర్తక,వాణిజ్య కేంద్రంగా రామచంద్రపురం



## చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన భవనం ప్రారంభ సభలో మంత్రి సుభాష్

**రామచంద్రపురం, పెన్ పవర్, ఆగస్టు 25:** రామచంద్రపురం నియోజవర్గాన్ని వర్తక, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మహాలక్ష్మి నగర్లో సుమారు కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన ది రామచంద్రపురం చాంబర్ ఆఫ్ కామర్స్ భవన నిర్మాణాన్ని మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల యశ్వంత్ రాయ్ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురాన్ని వర్తక, వాణిజ్య రంగాలతోపాటు అన్ని విభాగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. చిన్న చిన్న పరిశ్రమల ఏర్పాటు చేయటం ద్వారా నిరుద్యో గులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామ న్నారు. వ్యాపారస్తుల శ్రేయస్సు కోరుతూ వారికి ఎల్లప్పుడూ అందుబా టులో ఉంటానని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారులు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సుమారు కోటి రూపాయలు వెచ్చించి నూతన భవనాన్ని నిర్మించి చాంబర్ ఆఫ్ కామర్స్ కు అందించిన దాత, కామర్స్ అధ్యక్షులు కొవ్వూరి తాతారెడ్డిని మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. వ్యాపారంతో పాటు, సేవా దృకృథం కూడా కలిగి ఉండడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగులకు జాబ్ మేళాలు, మహిళలకు, వితంతువులకు ఉపాధి కల్పన ధ్యేయంగా కుట్టు మిషన్ల శిక్షణ, జ్యూట్ బ్యాగ్స్ తయారీ, ఎంబ్రాయిడరీ, బ్యూటీషియన్, కాస్మోటిక్, గృహోపకరణాల తయారీ వంటి వృత్తి విద్య కోర్సుల్లో ఉచిత శిక్షణలు ఇస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఒక ప్రత్యేకమైన ప్రణాళిక కలిగి ఉన్నామని, నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రభుత్వంతోపాటు, సిఎస్ఆర్ నిధులు ద్వారా మరింత ప్రగతి సాధిస్తామన్నారు. ఇక్కడ తయారుచేసిన వస్తువులు లోకల్ గానే కొనుగోలు జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. దీనికి వ్యాపారస్తులంతా సహకరించాలని కోరారు. కార్మికులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు తాతారెడ్డి, కంచుమర్తి బాబురావులు మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణంలో 27 యూనియన్లు పనిచేస్తున్నాయన్నారు. యూనియన్ల, కార్మికుల సమస్యలు పరిష్కారానికి చాంబర్ ఆఫ్ కామర్స్ కృషి చేస్తుందన్నారు. కార్మికుల సమస్యల పట్ల నిత్యం కృషి చేస్తున్న మంత్రి సుభాష్ చాంబర్ ఆఫ్ కామర్స్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులు మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పోలిశెట్టి చంద్రశేఖర్, గాదంశెట్టి శ్రీదేవి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తాతారెడ్డి, ఉపాధ్యక్షులు కంచుమర్తి బాబురావు, కార్యదర్శి పసుపులేటి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, గౌరవ అధ్యక్షులు మూర్తి, పలు యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ రవాణా నిల్వలపై కఠిన చర్యలు తప్పవు.





## జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు 25:**తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఎరువుల పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని అక్రమ రవాణా లేదా నిల్వలు జరిగితే కఠినచర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎవరు తప్పుడు విధానాలు అనుసరిస్తే క్షమించం అని కలెక్టర్ పి. ప్రశాంతి హెచ్చరించారు. సోమవారం కలెక్టర్ కోరుకొండ గ్రామంలోని గ్రోమోర్ స్టోర్ గోడౌన్ శ్రీ పద్మజ పెర్టిలైజర్స్ జనరల్ స్టోర్ ను పరిశీలించారు. అలాగే సీతానగరం మండలంలోని వెదుళ్ళపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరపతి ప్యాక్ సొసైటీ రికార్డులు, స్టాక్ రిజిస్టర్ పరిశీలించి సరఫరా వినియోగం వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ఎరువులు యూరియా లను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మాత్రమే ఎరువులను పంపిణీ జరగాలన్నారు. ఒక్కో రైతుకు కేటాయించిన పరిమితిని మించ కూడదన్నారు. రవాణా నిల్వ వివరాలు ఆన్లైన్లో అప్డేట్ చేయాలన్నారు. ప్యాక్ సొసైటీ లైసెన్స్ కలిగిన డీలర్లు మాత్రమే ఎరువుల విక్రయాలు నిర్వహించాలన్నారు. ఎరువుల సరఫరా వినియోగంపై రికార్డులను తనిఖీ చేసి తాసిల్దార్ సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ రవాణా నిల్వలపై ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని ఎవరు నిబంధనలు ఉల్లంఘించకూడదని హెచ్చరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు ఉల్లంఘించిన సంబంధిత సిబ్బందిపై శాఖ నోటీసులు జారీ చేసి నిర్దిష్ట గడువులోగా వివరణ కోరాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం స్టాక్ వివరాలు సరిగా నమోదు చేయకపోవడం, అక్రమ రమా నాకు అవకాశం కలిగించే తప్పుడు పద్ధతులు సహించబోమని ఆమె స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి ఎం వెంకటరమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ మధుసూదన్ రావు, మండల తాసిల్దార్ అంకం శ్రీనివాస్, ఏడి జయ రామలక్ష్మి, ఏవో గౌరీదేవి, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# పీజీఆర్ఎస్‌లో 631 అర్జీలు





## తక్షణ పరిష్కారం చూపండి: కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ పెన్ పవర్ ప్రతినిధి,ఆగస్టు 25:** జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ఈ వారం మొత్తం 631 అర్జీలు అందాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ షణ్మోహన్‌తో పాటు జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీష, జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్‌వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాసు, సీపీవో పీ. త్రినాథ్, జీజీహెచ్ ఎస్డీసీ ఎన్. శ్రీధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.ప్రజలు సమర్పించిన అర్జీలలో బియ్యం కార్డు మంజూరు, కార్డులో పేర్ల మార్పులు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి ఆన్‌లైన్ నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రెయిన్- కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం ఆన్‌లైన్ సమస్యలు వంటి అంశాలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ: ప్రతి వారం పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు.అధికారులు ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తికరమైన పరిష్కారం అందించాల్సిందిగా ఆదేశించారు. ఇప్పటికే పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా స్థాయి అధికారులు ఆడిట్ చేసి, నివేదికను రాష్ట్రానికి పంపించాలని సూచించారు.“ఒకే సమస్యపై పునరావృతంగా అర్జీలు రాకుండా జాగ్రత్తలు



తీసుకోవాలి” అని ఆయన స్పష్టం చేశారు.పీజీఆర్ఎస్ సమావేశానికిహాజరుకాలేకపోయిన ప్రజలు తమ అర్జీలను %వీవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని, అలాగే అర్జీల ప్రస్తుత స్థితి తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నంబర్ 1100 కి కాల్ చేయవచ్చని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

# కలపర్రు లో కనిపించని ప్రగతి





**ఏలూరు ఆగస్టు 25 పెన్ పవర్:** పెదపాడు మండలం లో పారిశ్రామిక ప్రాంతంగా ప్రకటితమైన కలపరు గ్రామంలో ప్రగతి కనిపించడం లేదు. జాతీయ రహదారిపై టోల్ గేట్ దీని పరిధిలో ఉన్నా, అందుకు తగ్గట్టుగా ఆదాయం రావడం లేదు. ఐదేళ్ల క్రితం ప్రారంభించిన సచివాలయ భవన నిర్మాణం 50 శాతం మాత్రమే పూర్తయింది. ఇరుకైన భవనంలోనే పంచాయతీ కార్యాలయం నిర్వహిస్తున్నారు. జగనన్న కాలనీలో అంతర్గత రహదారులు, రక్షిత తాగునీరు విద్యుత్ సౌకర్యాలు లేక,గృహాలు నిర్మించిన లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. సంపద కేంద్రం గత ఐదేళ్లుగా అందుబాటులో లేక పోవడంతో, గ్రామంలోని హిందూ స్మశాన వాటిక ముఖద్వారం వద్ద వ్యర్థాలను డంపింగ్ చేస్తున్నారు. ఇక పంచాయతీ ఆదాయం వీధి దీపాలు, పారిశుద్ధ్య పనులు రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణకు, నిధులు తగినన్ని లేక సమస్యలు పరిష్కరించలేకపోతున్నామని పాలకవర్గం వాపోతోంది.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఆర్థిక సంఘం నిధులు విద్యుత్ బిల్లులకే సరిపోతుంది.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పంచాయతీల విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించేది.వైకాపా సర్కార్ ఈ విధానానికి స్వస్తి పలికింది.దీంతో ఆర్థిక సంఘం నిధుల పై కరెంటు బిల్లుల భారం పడి,అభివృద్ధి కుంటుపడింది. నిబంధనల ప్రకారం టోల్ రుసుములోని కొంత భాగాన్ని గ్రామపంచాయతీకి చెల్లించాలి. గ్రామ పంచాయతీకి పన్నుల రూపంలో ఇతరత్రా వచ్చే ఆదాయం నిర్వహణకే సరిపోతుంది. కొత్త దీపం వేయాలన్నా,బ్లీచింగ్, దోమల నివారణ మందు చల్లడానికి నిధులు లేవు. పంచాయతీ నిర్వహణ ఖర్చు అదనపు భారంగా ఉంది.

# ‘నీట్’ లో మెరిసిన సౌమ్యశ్రీ

**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్టు 25:** జాతీయ వైద్య ప్రవేశ పరీక్ష నీట్..యూజీ ఫలితాల్లో మాసా యామినీ సౌమ్యశ్రీ విశేష ప్రతిభ కనబరిచి ప్రభుత్వ వైద్య కళాశాల (రాజమహేంద్రవరం)లో సీటు సాధించారు. పెద్దాపురం మండలం తిరుపతి గ్రామానికి చెందిన మాసా చందర్రావు, నూకరత్న%శీ% దంపతుల కుమార్తె అయిన యామినీ సౌమ్యశ్రీని ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం అమరావతి సచివాలయంలో ఘనంగా సత్కరించారు. జాతీయస్థాయిలో నిర్వహించిన ఈ పోటీపరీక్షలో



ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు రాణించడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ఎంబీబీఎస్ తరువాత పీజీలో ఏదైనా స్పెషలైజేషన్ చేసి మంచి వైద్యురాలిగా గుర్తింపు పొందాలన్నది తన ఆశయమని ఈ సందర్భంగా సౌమ్యశ్రీ తెలిపారు.

# తెలుగు భాష పరిరక్షణ మన ఆత్మగౌరవం






- రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు
- కాకినాడలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**కాకినాడ స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఆగస్టు 25 :**"మన తెలుగు భాషకు గొప్ప చరిత్ర, సాహిత్య సంపద, సంస్కృతి, సంప్రదాయాల గౌరవం ఉంది. ఈ భాష నిలిచేలా చేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యం. తెలుగు పరిరక్షణ అంటే మన ఆత్మగౌరవ పరిరక్షణ" అని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు. సోమవారం కాకినాడలోని ఐడియల్ కళాశాలలో డాక్టర్ పి. చిరంజీవి కుమారి స్మారకార్థం నిర్వహించిన తెలుగు భాషా ఉత్సవాల్లో భాగంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ టి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సానా సతీష్ బాబు, ముందుగా డాక్టర్ చిరంజీవి కుమారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సానా సతీష్ బాబు వ్యాఖ్యలు:

"తెలుగు మన గౌరవం. దానిని కాపాడుకోవడం మన బాధ్యత."రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషా పరిరక్షణ కోసం కృషి చేస్తోందని, ఇప్పటికే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ దిశగా ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావుతో తెలుగు భాష అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించినట్లు చెప్పారు.విదేశాల్లో తెలుగు ప్రజలు తమ పిల్లలకు భాష నేర్పుతుండగా, మన రాష్ట్రంలోనే తెలుగు వినియోగం తగ్గిపోవడం బాధాకరమని పేర్కొన్నారు. "తల్లిదండ్రులు పిల్లలకు తెలుగు నేర్పించడం, ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో తెలుగు వినియోగాన్ని పెంచడం ద్వారా భాషకు నిజమైన పరిరక్షణ లభిస్తుంది" అని పిలుపునిచ్చారు.యువతలో తెలుగు సాహిత్యాన్ని పెంపొందించేందుకు ఐడియల్ కళాశాల చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం సానా సతీష్ బాబును ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎన్ఎస్ మూర్తి, కిరణ్, పి. రమేష్, ప్రముఖ కథా రచయిత మాకినీడి సూర్యభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం కాకినాడ జిల్లాలోనే విలీనం కావాలి!

- ద్రాక్షారామలో అఖిల పక్ష జె.ఏ.సీ ధర్నా - ప్రజల ఉవ్వెత్తున స్పందన




**రామచంద్రపురం,పెన్ పవర్,ఆగస్టు 25 :**
రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు మరోసారి తమ డిమాండ్‌ను బలంగా వినిపించారు. "రామచంద్రపురాన్ని కాకినాడ జిల్లాలోనే విలీనం చేయాలి!" అంటూ అఖిల పక్ష జాయింట్ యాక్షన్ కమిటీ (జె.ఏ.సీ) ఆధ్వర్యంలో ద్రాక్షారామ బోస్ బొమ్మ సెంటర్ వద్ద భారీ ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమానికి పల్లెల ప్రజలు, వ్యాపారవర్గాలు, విద్యార్థులు, ఆటో యూనియన్లు, విప్లవ సంఘాలు, మైనార్టీ సంఘాలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పట్టణమంతా నినాదాలతో మారుమ్రోగింది.
జె.ఏ.సీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో-కన్వీనర్ బి.సిద్ధూ, సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు చీకట్ల వెంకటేశ్వర రావు, ప్రభుత్వ ఉద్యోగుల జె.ఏ.సీ కన్వీనర్ ఎం.వేంకటేశ్వరరావు, సీపీఐ నాయకులు శారద తదితరులు మాట్లాడుతూ – "అమలాపురం జిల్లా కేంద్రం రామచంద్రపురం నుండి 60 కి.మీ. దూరంలో ఉండడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు.సాధారణ పత్రాల కోసం కూడా రెండు రోజుల సమయం వృథా అవుతోంది. అత్యవసర వైద్య సేవలు అందుబాటులో లేక ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు వస్తున్నాయి." అన్నారు. తుఫానులు, వరదల సమయంలో రహదారులు మూసుకుపోయి రవాణా పూర్తిగా స్తంభించి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాకినాడ జిల్లా కేంద్రం రామచంద్రపురానికి కేవలం 25 కి.మీ. దూరంలో ఉండి, విశ్వవిద్యాలయం, ఆధునిక వైద్య సదుపాయాలు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు సమీపంలో ఉన్నాయి. ప్రజల జీవనావసరాలు అన్నీ కాకినాడతోనే ముడిపడి ఉన్నాయి. అని వారు పేర్కొన్నారు.నాయకులు 2022%-%23లో జిల్లాల పునర్విభజనలో రామచంద్రపురాన్ని కోనసీమ జిల్లాలో చేర్చడం ఘోర తప్పిదమని, ప్రజాభిప్రాయాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిల్లాల పునర్విభజన సబ్ కమిటీ ఈ తప్పును వెంటనే సరిచేయాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి హెచ్చరిక :ప్రభుత్వం వెంటనే రామచంద్రపురాన్ని కాకినాడ జిల్లాలో చేర్చే నిర్ణయం తీసుకోకపోతే రహదారి జామ్‌లు, ఆఫీసుల ముట్టడులు, రాష్ట్రవ్యాప్త ఆందోళనలు తప్పవని జె.ఏ.సీ నేతలు హెచ్చరించారు.ఈ ధర్నాలో సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు వెంటపల్లి భీమా శంకరం, వానపల్లి నాగరాజు, జనసేన నాయకులు ఫజల్, బీసీ నాయకులు కదలి రాంపండు, జర్నలిస్టు నాయకులు వెంకట రమణ, పీడీఎస్యూనేత కరుపోతు నవీన్, ఏఐకేఎంఎస్ నాయకులు రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హర్షం వ్యక్తం చేసిన ఒ.బి.సి.బిజెపి.నాయకులు



**వి.ఆర్.పురం**
**పెన్.పవర్.ఆగస్టు.25:**డైనిమిక్,లీడర్,వంగర గోపీ శ్రీనివాసరావు బి.జె.పి.రాష్ట్ర అధ్యక్షులు మాధవన్,మరోసారి ఒ.బి.సి.బి.జె.పి.రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడం జరిగింది.పార్టీ పట్ల అంకి తబావంతో పనిచేస్తున్నారని,ఎన్నో ఉన్నతమైన పదవుల కు చేరుకోవాలని,ఒ.బి.సి.బిజెపి జిల్లా ప్రదాన కార్యదర్శి ఐ.వి.వి.ప్రసాద్,రాష్ట్ర కిషాన్,వెరీర్భా నాయకులు నోముల రామారావు,సొసైటీ డైరెక్టర్,నోముల సత్యనారాయణ,బి.జె.పి.మాజీ అధ్యక్షులు తుర్రం వెంకటనారాయణ,హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఒ.బి.సి.బిజె పి.జిల్లా ప్రదాన కార్యదర్శి ఐ.వి.వి.ప్రసాద్,మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బుడుగు బలహీనవర్గాల పేదప్రజల కోసం ప్రవేశ పెట్టిన పధాకాలు విశ్వకర్మ యోజన పదకం,సుకన్య యోజన పథకం,జనదన్యయోజన పథకాలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,కోరారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**బార్ అసోసియేషన్‌లో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ**




**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 25:**
పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలూరి సుబ్రహ్మణ్యం తెలిపారు. జల కాలుష్యం నివారణ కోసం ధరిత్రి రక్షిత సమితి ఆధ్వర్యంలో సోమవారం బార్ అసోసియేషన్ న్యాయవాదులకు మట్టి వినాయక ప్రతిమలు, వినాయక వ్రత కథ పుస్తకాలు పంపిణీ చేశారు.సమితి అధ్యక్షురాలు సిమకుర్తి సురేఖ మాట్లాడుతూ సాంప్రదాయ పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. న్యాయవాదులు మట్టి గణపతిని పూజించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆమె అభినందించారు. గత మూడేళ్లుగా బార్ అసోసియేషన్‌కు మట్టి వినాయక విగ్రహాలను అందజేస్తున్నందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు.కార్యక్రమంలో మహిళా న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొని సహన్యాయవాదులకు వినాయక ప్రతిమలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చెక్కపల్లి చంటి, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యుడు నరహరిశెట్టి రవికృష్ణ, కమిటీ సభ్యులు, ధరిత్రి రక్షిత సమితి కార్యదర్శి కొమిరిశెట్టి నరసింగరావు, ట్రెజరర్ సిమకుర్తి మురళీకృష్ణ, సభ్యులు కృష్ణకుమార్ (బాబీ), మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ కార్యాలయంలో పిల్లి సూర్యప్రకాష్ జన్మదిన వేడుకలు





**రామచంద్రపురం, పెన్ పవర్, ఆగస్టు 25:**రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పిల్లి సూర్యప్రకాష్ జన్మదిన వేడుకలు సోమవారం వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు పార్టీ అధికార ప్రజా ప్రతినిధులు, మండల కన్వీనర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కాజులూరు మండల వైస్సార్సీపీ నాయకులు పినిపే కొండ బాబు తదితరులు ప్రత్యేకంగా విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు.జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతీ ఒక్కరికి పిల్లి సూర్యప్రకాష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పర్యావరణ గణపతి విగ్రహాలు పంపిణీ



**తాళ్లపూడి, పెన్ పవర్, ఆగస్టు 25:**వినాయక చవితి అందరూ సంతోషంగా చేసుకోవాలని, గణేశుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆశిస్తూ తాళ్లపూడి లోని శ్రీ విజేత హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు పర్యావరణ గణపతి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డా జొన్నకూటి ప్రమోద్ విద్యార్థులకు వినాయక చవితి ప్రాశక్తిని వివరిస్తూ, మట్టి విగ్రహాలతో పూజ చేయాలని తద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ అవుతుందని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ ఇంచార్జ్ కె కరుణ, ఉపాధ్యాయులు ఆలీ, కరిష్మా, గంగారత్నం, సలోమి, మేరీ కిరణ్మయి, చంద్ర మాలిక, విజయ రాజు, వర్ధన్ రాజు, వెంకట్, చంద్రిక పాల్గొన్నారు.

## శిధిలావస్థకు బోడిపాలెం వంతెన - లంక గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు








**కొత్తపేట, పెన్ పవర్, ఆగస్టు25:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం ముక్తేశ్వరం ప్రధాన పంట కాలువపై ఉన్న బోడిపాలెం వంతెన శిధిలావస్థకు చేరుకుంది. ఆరు శతాబ్దాల క్రితం బ్రిటిష్ కాలంలో నిర్మించిన ఈ వంతెన, నేటికీ లంక గ్రామాలైన కేదార్లంక, నారాయణలంక, వీదివారిలంక, ధనమ్మమర్రి వంటి పలు ప్రాంతాలకు ప్రధాన ఆధారం.
ఈ వంతెన ద్వారానే పక్కనే ఉన్న మండల కేంద్రమైన కొత్తపేటకు నిత్యం రైతులు తమ పంటలను మార్కెట్లకు రవాణా చేస్తున్నారు. అరటి, మిర్చి, వంకాయ, దొండకాయ, గుమ్మడికాయ వంటి వాణిజ్య పంటలు అంతా ఈ వంతెనపై ఆధారపడి రవాణా అవుతున్నాయి. అంతేకాదు, వందల సంఖ్యలో ఇటుక బట్టీలు నడుస్తున్నవి, ఇటుకల రవాణాకు కూడా ఈ వంతెనే ఏకైక మార్గం.ప్రతిరోజూ వందలాది వాహనాలు ఈ వంతెన గుండా ప్రయాణిస్తున్నప్పటికీ, వంతెన బలహీన పడిపోవడంతో ప్రాణాలకు ముప్పు ఏర్పడే పరిస్థితి నెలకొంది. గ్రామాల మధ్య రాకపోకలులో వాహనాలు రద్దీ ఏర్పడి కొన్ని సందర్భాలలో వంతెనపై ఆగిపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలోనే పవిత్ర పుణ్యక్షేత్రమైన ధనమ్మ మర్రి ప్రాచుర్యం పొందిన దేవాలయం ఉంది, సుమారుగా రెండు జిల్లాల నుండి భక్తులు ఈ ప్రాంతానికి వచ్చి ధనమ్మ మర్రి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటూ ఉంటారు. ఆదివారం, మంగళవారం వేలమంది భక్తులు ఈ ప్రాంతానికి వస్తూ ఉంటారు, కాలాను క్రమంలో,జనాభా పెరుగుదల, ప్రజల జీవనాధారం, మెరుగుపడటంతో, ఈ వంతెన ప్రస్తుత అవసరాలకు సరిపోవటం లేదని భారీ వాహనాలు వస్తుంటే ఎదురుగా వస్తున్న వాహనాలు తప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది, కొన్ని సందర్భాలలో ప్రమాదాలు ఎదుర్కొంటున్నామని, ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు మాట్లాడుతూ "మా వ్యవసాయ పంటలతో పాటు వ్యాపారాల ద్వారా ప్రభుత్వం కోట్లాది ఆదాయం పొందుతోంది. అయినప్పటికీ ఈ వంతెన అభివృద్ధి పై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు" అని, వాపోతున్నారు.
ప్రభుత్వ నిర్లక్ష్యం పై ఆవేదన
ప్రభుత్వం తరపున ఇప్పటివరకు ఏ ప్రణాళికా రూపకల్పన లేకపోవడంపై గ్రామ ప్రజలు, రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పునరుద్ధరణకు గానీ, కొత్త వంతెన నిర్మాణానికి గానీ ఏ నిర్ణయం తీసుకోకపోవడం ప్రజల ఆగ్రహానికి కారణమవుతోంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బోడిపాలెం వంతెనను అభివృద్ధి చేసి, గ్రామాల రవాణా సౌకర్యాన్ని పటిష్టం చేయాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. లేదంటే రానున్న రోజుల్లో రవాణా పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.



# జిల్లా ఎస్పీ కార్యాలయ పీజీఆర్ఎస్ లో త్వరితగతిన ప్రజాసమస్యల పరిష్కారం





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఆగస్ట్ 25:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని సోమవారం తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి.నరసింహ కిషోర్, అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఎన్.బి.ఎం మురళీకృష్ణ, అడిషనల్ ఎస్పీ(లా అండ్ ఆర్డర్) ఏ.వీ.సుబ్బరాజు లు పీజీఆర్ఎస్ పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించారు. వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాదిదారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు జారీ చేశారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం" కార్యక్రమానికి 28 ఫిర్యాదులు వచ్చాయని, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనదని తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఆధ్వర్యంలో ప్రాజాసమస్యలు త్వరితగతిన పూర్తికావడంతో జిల్లా ప్రజలు సంతృప్తి చెంది, ఎస్పీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిజెపి సారథ్యం కార్యక్రమానికి కాజులూరు మండలం నుంచి భారీగా కార్యకర్తల రాక



**కాజులూరు, పెన్ పవర్,ఆగస్టు 25:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ తొలిసారి అమలాపురం వచ్చిన సందర్భంగా నిర్వహించిన సారథ్యం కార్యక్రమానికి కాజులూరు మండలం నుండి కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మండల అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ ఆధ్వర్యం లో ఆటోలు,బైకులు,కార్లలో ఊరేగింపుగా అమలాపురం చేరిన కార్యకర్తలు,ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పాల్గొన్నారు.ఈ విజయవంతమైన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షు రాలు కొప్పన లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు,మహిళా నాయకురాలు తలాటం అమ్మాజీ, ఇతర జిల్లా,మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ప్రతీ గ్రామంలో అభ్యర్థులను నిలబెట్టి విజయాన్ని సాధిస్తామని మండల అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ ధీమా వ్యక్తం చేశారు.

# మట్టి వినాయకునినీ పూజిద్దాం, పర్యావరణాన్ని రక్షిద్దాం



**అమలాపురంరూరల్,పెన్ పవర్, ఆగస్టు25:** ఈదరపల్లి వినాయక గుడి వద్ద కోనసీమ ఆహారనిది,అండ్ పవన్ కళ్యాణ్ భావజాలం తో బండారు. సురేష్ మరియు అద్దంకి.సత్య ప్రసాద్ (చిన్న) ఆధ్వర్యంలో మట్టి వినాయక పంపిణి జరిగింది.ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధిగా అమలాపురం జనసేన నాయకులు శ్రీ నల్లా శ్రీధర్ హాజరు అయ్యి ఫస్ట్ బొమ్మని ఊరి పెద్దలు అడపా కోటేశ్వరరావు,
మోరం శివన్నారాయణ కి అందజేసి ఈ కార్యక్రమంని ప్రారంభించారు, అందరికి మట్టి బొమ్మలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జక్కంపూడి త్రిమూర్తులు,అద్దంకి చంద్రరావు, అద్దంకి వెంకన్నబాబు,ర్యాలీ గోవిందరావ్, అడపా బొద్దు,అడపా శ్రీను,సుధా నరసింహరావ్, అడపా ప్రకాష్,చింతపల్లి చిన్నా, మోరం బుజ్జి, గోకరకొండ స్వామి,కొప్పుల తాతాజీ, వీరు గట్టెం, పోలిశెట్టి పవన్ మహేష్, నల్లా చైతన్య, బోణం సత్తిబాబు,కురచ బాబు,చీకట్ల కిరణ్,నిమ్మకాయల రాజేష్,అద్ద%శీ%కి త్రిమూర్తులు,అద్దంకి సూరిబాబు, గంధం విష్ణు,జక్కంపూడి నాని,కర్రీ వీరబాబు,అడపా భవాని, దోసూరి కాశీ,దోసూరి వెంకటేష్,వెధుల్లా పల్లి అయ్యప్ప,సుధ నానాజీ,అద్ద%శీ%కి చైతన్య, కుంపట్ల పండు, పోలిశెట్టి శేఖర్,పవన్ పంతులు,సుంకర శంకర్ ఊరి పెద్దలు,జనసేన నాయకులు,వీరమహిళలు, ఆహారానిది సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవన పంటల ద్వారా అదనపు ఆదాయం





**గంగవరం, పెన్ పవర్ ,ఆగస్టు 25:** ఉజ్జనవన పంటల ద్వారా అది కాదాయం పొందవచ్చని డాక్టర్ వైయస్సార్ ఉద్యానవన విశ్వవిద్యాలయం కొవ్వూరు ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ కే రవీందర్ కుమార్ ,డాక్టర్ స్నేహలత రాణి అన్నారు. సోమవారం మండలంలోని ఆమదాలపంద రాజంపాలెం గ్రామంలో సందర్శించి రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందుతున్న సౌకర్యాలు సబ్సిడీలు గురించి రైతులకు వివరించారు. గిరిజన రైతాంగం అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోవాలో రైతులను అడిగి తెలుసుకున్నారు రైతుల అభిప్రాయాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు పంపి రైతులకు అవసరమయ్యే పనిముట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గ్రామంలోని ఉద్యానవన పంటలైన జీడిమామిడి, కరపెండలం, బెండ ,బీర పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. వారి వెంట ఏ ఈ ఓ మల్లు దొర ఎంపిఈఓ స్వర్ణలత, రైతులు కలుముల ప్రసాద్ దొర, ప్రదీప్ కుమార్ దొర ,సత్యనారాయణ, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# పోలీసు సేవల్లో సాంకేతికత ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

## భీమవరం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటింగ్ కానిస్టేబుల్స్‌కు ప్రత్యేక అవగాహన కార్యక్రమం









**క్రైమ్ బ్యూరో పెన్ పవర్ భీమవరం, ఆగస్టు 25:** పోలీసు శాఖలో అమలవుతున్న నూతన సాంకేతిక విధానాలపై కంప్యూటర్ ఆపరేటింగ్ కానిస్టేబుల్స్‌కి అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,
"పోలీసు సేవలను ప్రభావవంతంగా, పారదర్శకంగా మార్చడంలో సాంకేతికత కీలకం. క్రిమినల్ డేటాబేస్‌లలో సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా నేర పరిశోధన వేగవంతమవుతుంది. ప్రతి సిబ్బంది ఈ అప్లికేషన్లను అర్థం చేసుకొని, సమర్థవంతంగా వినియోగించాలి. దీని ద్వారా ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడమే కాకుండా, నేర నియంత్రణ సులభమవుతుంది. పోలీసు-ప్రజల మధ్య బంధం మరింత బలపడుతుంది." అని పేర్కొన్నారు.

ఈ అవగాహన కార్యక్రమంలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ అండ్ సిస్టమ్స్, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ పోలీసింగ్ సొల్యూషన్స్, ఇంటర్-ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్, ఇంటిగ్రేటెడ్ రోడ్డు ఆక్సిడెంట్ డేటాబేస్, క్రైమ్ మల్టీ ఏజెన్సీ సెంటర్, ఈ సాక్ష్య వంటి పలు అప్లికేషన్ల వినియోగంపై జిల్లా ఐటీ కోర్ టీమ్ సిబ్బందికి సవివరంగా శిక్షణ ఇచ్చింది.

కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి. పుల్లారావు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, సైబర్ అండ్ సోషల్ మీడియా ఎస్సై రవికుమార్, జిల్లా ఐటీ కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మారథాన్‌లో మెరిసిన పశ్చిమ గోదావరి పోలీసు కానిస్టేబుల్





**భీమవరం, పెన్ పవర్ ఆగస్ట్ 25:** హైదరాబాద్‌లో నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 42.2 కిలోమీటర్ల మారథాన్ రన్‌లో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ ఎస్.వి.ఎస్. ప్రసాద్ (2386) అద్భుత ప్రతిభ కనబరిచారు. కేవలం 4 గంటల 19 నిమిషాల్లో రన్ పూర్తి చేసి, ఫినిషర్ మెడల్ సాధించారు.

కానిస్టేబుల్ ప్రసాద్ సాధించిన ఈ విజయాన్ని గుర్తిస్తూ జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

ఎస్పీ మాట్లాడుతూ .–"పోలీసు ఉద్యోగంలో శారీరక, మానసిక దృఢత్వం అత్యంత ముఖ్యం. దానికి నిలువెత్తు నిదర్శనంగా కానిస్టేబుల్ ప్రసాద్ నిలిచారు. ఆయన క్రమశిక్షణ, నిబద్ధత అందరికీ ఆదర్శం. ఈ విజయం జిల్లా పోలీసు బలగాలకు స్ఫూర్తినిస్తూ, పోలీసు శాఖకు గర్వకారణమైంది." అని ప్రశంసించారు.

భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి, పశ్చిమ గోదావరి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు.

కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు, జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ ఎం.వి.వి సత్యనారాయణ, జిల్లా పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్ సి.హెచ్. మోజేష్ పాల్గొన్నారు.

# కాకినాడలో 40వ జాతీయ కంటి దానం పక్షాల బ్లైండ్‌నెస్ అవేర్నెస్ ర్యాలీ ప్రారంభం

**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 25:** 40వ జాతీయ కంటి దానం పక్షాల బ్లైండ్‌నెస్ అవేర్నెస్ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి. నరసింహ నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు జరుగనుంది.జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన ఈ ర్యాలీలో డా. నరసింహ నాయుడు మాట్లాడుతూ కంటి దానం ఒక మహోన్నతమైన సేవ అని, ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి కంటి దానానికి సంసిద్ధులుకావాలని పిలుపునిచ్చారు. కంటి దానం ద్వారా కంటి వెలుగు కోల్పోయిన వారికి కొత్త ఆశ కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ ర్యాలీలో మేనేజింగ్ డైరెక్టర్ డా. పి. శ్రీనివాస, జిల్లా వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు కంటి దానం అవసరంపై అవగాహన కల్పిస్తూ బ్లైండ్‌నెస్ నివారణకు



తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.జిల్లాలో కంటి దానం పట్ల విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టి, మరింత మంది ముందుకు రావడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే మా లక్ష్యం - జిల్లా ఎస్పీ

## పి.జి.ఆర్.ఎస్ వేదికలో 13 అర్జీల స్వీకరణ - నిర్ణీత గడువులో శాశ్వత పరిష్కారం భరోసా





**భీమవరం, పెన్ పవర్ ఆగస్టు 25:** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ
"ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. ఒకే సమస్యపై అర్జీలు పునరావృతం కాకుండా నిర్ణీత గడువులో చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలి. బాధితులు పోలీస్ శాఖను భరోసాగా చూడాలి." అని పోలీస్ అధికారులను ఆదేశించారు.

**ప్రజలతో నేరుగా భేటీ:**
కార్యక్రమానికి హాజరైన ప్రజల నుండి వచ్చిన సమస్యలను ఎస్పీ స్వయంగా విని, తక్షణ స్పందన ఇచ్చారు. సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యలపై పూర్తి స్థాయి విచారణ జరిపి శాశ్వత పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

**స్వీకరించిన ఫిర్యాదులు:**
సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ–ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం, ప్రేమ పేరుతో మోసం, ఆస్తి తగాదాలు తదితర సమస్యలపై మొత్తం 13 అర్జీలు స్వీకరించారు,
కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చవితి ఉత్సవాలు కమిటీ లకు అవగాహన సదస్సు:ఎస్ఐ పవన్ కుమార్

- మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేసిన ఎస్సై పవన్ కుమార్
- చవితి మంటప నిర్వాహకులకు అవగాహన సదస్సు



**గోకవరం, పెన్ పవర్, ఆగస్టు 25 :** వినాయక చవితి వేడుకల్లో పర్యావరణ హితంగా ప్రతి ఒక్కరు మట్టి గణపతి ప్రతిమలను పూజించాలని స్థానిక ఎస్సై విఎన్వి పవన్ కుమార్ కోరారు.మండలంలోని వినాయక చవితి ఉత్సవాలు పురస్కరించుకుని గ్రామాలో, వీధులల్లో వినాయక చవితి మంటపాల వేసి చవితి ఉత్సవాలు నిర్వహించు కమిటీ నిర్వాహకులు తీసుకోవలసిన అనుమతులు, మండపాల భద్రత మొదలగు విషయాలపై సోమవారం ఎస్ఐ పవన్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు నిర్వహించేవారు శాంతియుత వాతావరణంలో ఆనందోత్సవాలతో జరుపుకోవాలని, వినాయక చవితి మంటపాలు వద్ద ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు అశ్లీల నృత్యాలు జరుపకూడదని తెలిపారు. ఆదేవిధంగా విగ్రహాల నిమజ్జనాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మంటపాలలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులు వినియోగించకుండా సహజసిద్ధమైన మట్టి, ఇతర సహజసిద్ధమైన, సాధారణంగా నీటిలో సులభంగా కరిగిపోయే విగ్రహాలను ఏర్పాటుచేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చునని తెలిపారు. అనంతరం ఎస్ ఐ పవన్ కుమార్ భక్తులకు మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు.

# పరిశోధనల జోరుతోనే వైజ్ఞానిక పురోగతి సాధ్యం

**తాడేపల్లిగూడెంలో ఏపీ నిట్ విద్యార్థుల ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో ఎప్టానిక్స్ సిఈఓ దాసరి రామకృష్ణ సందేశం**






**తాడేపల్లిగూడెం , పెన్ పవర్ ఆగస్టు 25:**
"పరిశోధనల జోరుతోనే వైజ్ఞానిక పురోగతి సాధ్యమవుతుంది. విద్యార్థులు సద్బుద్ధి, సంకల్పం, పట్టుదల, కృషిని ఆయుధాలుగా మలుచుకుంటే విజయ శిఖరాలను అధిరోహించడం సులభం" అని ఎప్టానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిఈఓ దాసరి రామకృష్ణ అన్నారు.
2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి బీటెక్ కొత్త విద్యార్థుల కోసం ఏపీ నిట్ ప్రాంగణంలోని రవీంద్ర కళాభారతి ఆడిటోరియంలో సోమవారం ఘనంగా ప్రారంభమైన ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.
రామకృష్ణ మాట్లాడుతూ
"దేశ ప్రగతిలో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోంది. విద్యార్థులు ఇంటర్నెట్‌ను స్నేహితుడిగా చేసుకుంటే ఎన్నో తెలియని కొత్త విషయాలను నేర్చుకోవచ్చు. తాత్కాలిక ఆనందాలకు లొంగిపోతే భవిష్యత్తు అంధకారమవుతుంది. ఓ వినూత్న ఆలోచన ప్రపంచాన్ని మార్చివేయగలదు. కాబట్టి సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లకు నూతన ఆవిష్కరణల రూపకల్పనపై దృష్టి పెట్టాలి." అని సూచించారు.

**ఏపీ నిట్ పదేళ్ల ప్రస్థానం**
ఏపీ నిట్ ఇన్‌చార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.వి. రమణారావు మాట్లాడుతూ దేశంలో 31వ నిట్‌గా అవతరించిన ఏపీ నిట్ విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసిందని గుర్తు చేశారు.
"లక్ష్యాలను పట్టుదలతో సాధించిన విద్యార్థులు సమాజానికి మార్గదర్శకులవుతారు. కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్, రోబోటిక్స్, ఐఓటి, బ్లాక్‌చైన్ వంటి సాంకేతికతలపై పట్టు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాం. నైపుణ్యాలకు సాంకేతికత జోడిస్తే అద్భుతాలు సాధ్యం." అని వివరించారు.

**తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలి**
డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ కే. హిమబిందు, డీన్ అకడమిక్ డాక్టర్ ఎన్. జయరామ్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు.

**విద్యార్థుల కోసం వనరులు**
రిజిస్ట్రార్ డాక్టర్ పి. దినేష్ శంకర్ రెడ్డి, డీన్‌లు డాక్టర్ జి. రవికిరణ్ శాస్త్రి, డాక్టర్ కార్తీక్ శేషాద్రి, డాక్టర్ వీరేశ్ కుమార్, డాక్టర్ వి. సందీప్ విద్యార్థులు సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని, అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సెప్టెంబర్ 1 వరకు ఈ ఇండక్షన్ ప్రోగ్రామ్ కొనసాగనుంది. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్లు, విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 25:** జగ్గంపేటలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు అన్నారు. సోమవారం జగ్గంపేట–కాకినాడ రోడ్డులో వారపు సంత సందర్భంగా మెయిన్ రోడ్డుపై వేసిన దుకాణాలను ఎస్సై రఘునాథరావు తన సిబ్బందితో కలిసి వెనక్కి పెట్టించి ట్రాఫిక్ నియంత్రించారు. వారపు సంత దుకాణదారులు ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా దుకాణాలు వేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారుల సైతం రోడ్డుపై వాహనాలు నిలుపుదల చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించవద్దని ఎస్సై రఘునాధ రావు సూచించారు.

# రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ సభకు భారీగా బిజెపి నాయకులు





**కపిలేశ్వరపురం,పెన్ పవర్,ఆగస్టు 25:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ తొలిసారి అమలాపురం వచ్చిన సందర్భంగా నిర్వహించిన సారథ్యం కార్యక్రమానికి కపిలేశ్వరపురం మండలం నుండి అధిక సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మండల అధ్యక్షుడు నామాల శ్రీనివాసరావు ఆధ్వర్యం లో ఆటోలు,బైకులు,కార్లలో ఊరేగింపుగా అమలాపురం చేరిన కార్యకర్తలు,ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ను కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. విజయవంతమైన కార్యక్రమంలో అధిక సంఖ్యలో బీజేపీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ప్రతీ గ్రామంలో అభ్యర్థులను నిలబెట్టి విజయాన్ని సాధిస్తామని మండల అధ్యక్షుడు నామాల శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ఎకరా వరిపంటకు రెండు యూరియా బస్తాలు మాత్రమే

**ఎరువుల దుకాణాలు ,సొసైటీలను తనిఖీ చేసిన తహశీల్దార్, వ్యవసాయ అధికారిణి**



**గోకవరం, పెన్ పవర్, ఆగస్టు 25:** మండలంలోని సొసైటీలు,ఎరువుల దుకాణాలను సోమవారం మండల రెవెన్యూ అధికారి రామకృష్ణ,వ్యవసాయ అధికారిణి రాజేశ్వరి తనిఖీలు నిర్వహించి పలు ఆదేశాలను జారీ చేశారు. తనిఖీల్లో భాగంగా దుకాణాల్లోని ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులను పరిశీలించారు.డీలర్లు ఎరువులను రైతులకు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎరువులు గోకవరం మండలంలోని రైతులకు మాత్రమే అమ్మకాలు జరపాలని తెలిపారు.మండలంలో 8400 మంది వ్యవసాయ, ఉద్యానవన పంటలు సాగుచేస్తున్నారని,
వరి పంటకు మొత్తం పంట కాలానికి రెండు బస్తాలు మాత్రమే యూరియా పంపిణీ చేయాలని ఆదేశించారు.మండలంలో ఇప్పటి వరకు 1418 టన్నుల యూరియా రైతులకి పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఆగస్టు 25 నాటికి సొసైటీలలో 4 టన్నులు, ప్రయివేటు దుకాణాలలో 20 టన్నులు యూరియా నిల్వ ఉన్నట్లు తహశీల్దార్ , వ్యవసాయ అధికారిణి తెలిపారు.

# ఎంపీటీసీ పలివెల మధు వ్యాఖ్యలపై టీడీపీ నేతల విమర్శలు



**కపిలేశ్వరపురం, పెన్ పవర్, ఆగస్టు 25:** కపిలేశ్వరపురం మండలం అచ్యుతాపురం ఎంపీటీసీ సభ్యుడు పలివెల మధు ఇటీవల స్థానిక ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుపై చేసిన విమర్శలపై టీడీపీ నాయకులు తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగం గురించి పత్రికల్లో మాట్లాడటం మధు అవివేకానికి నిదర్శనమని వారు మండిపడ్డారు.
అచ్యుతాపురం గ్రామానికి సంబంధించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు మండల నిధులు, ప్రభుత్వ నిధులతో తీర్మానాలు ఆమోదించుకున్నప్పటికీ, ఒక్క పనీ పూర్తి చేయలేకపోయిన స్థితి మధుదేనని వారు ఆరోపించారు. ఎస్సీ కాలనీలో రోడ్లు, డ్రైన్లు, ఎస్సీ పేటలో రామాలయం, రెండు చేతి పంపులు, రామారావుపేటలో దుర్గమ్మగుడి నిర్మాణానికి రూ.10 లక్షలు ఆమోదం అయినా, పనులు జరగలేదని టీడీపీ నేతలు గుర్తు చేశారు.కాగా, కపిలేశ్వరపురం ఇండ్ల స్థలాల పంపిణీ సమయంలో స్థానిక ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుకు గౌరవం ఇవ్వకుండా వైయస్సార్సీపీ నాయకులు ప్రవర్తించిన రోజును ప్రజలు మరవరని వ్యాఖ్యానించారు. అప్పుడు గుర్తు రాని ప్రోటోకాల్, ఇప్పుడు ఎందుకు ముఖ్యమని ప్రశ్నించారు. "సత్యనారాయణపురంలో రూ.8 లక్షలతో సచివాలయం నిర్మాణానికి ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ శంకుస్థాపన చేయడం రాజ్యాంగ ఉల్లంఘనం కాదా? సర్పంచ్‌కు గౌరవం ఇవ్వకుండా, ప్రోటోకాల్ పాటించకుండా ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం జరగడం సరైన పద్ధతా?" అని వారు ప్రశ్నించారు.రాజ్యాంగం పేరుతో మాకు బోధనలు చేసే అర్హత పలివెల మధుకు లేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు ఆదేశాల మేరకు "సూపర్ సిక్స్" హామీలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నామని, అయినా విమర్శలు చేసేముందు వాస్తవాలను పరిశీలించాలని టీడీపీ నేతలు హితవు పలికారు.ఈ సమావేశంలో వాకతిప్ప ఎంపీటీసీ కుంచే ప్రసన్నకుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, కపిలేశ్వరపురం సర్పంచ్ సాక శ్రీనివాస్,టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మత్తాల మధు సుదన్‌రావు, టేకి గ్రామ శాఖ అధ్యక్షుడు కోల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అవాకులు చవాకులు మాట్లాడితే ఊరుకోం

- చేతనైతే సహాయం చేయండి?లేదంటే ఊరుకోండి.
- జెడ్పీటిసి వాళ్ళ రంగారెడ్డి,టిడిపి మండల నాయకులు
- టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు





**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.25 :** ఐదేళ్ళు కళ్ళు మూసుకుని ఇప్పుడు కాకమ్మ కబుర్లు చెప్పుకుంటూ,ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే ఊరుకోరని కూటమి ప్రభుత్వంపై అవాకులు చవాకులు మాట్లాడితే తగిన బుద్ధిచెప్పుతామని,కూటమి నాయకులు జెడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు బొర్రానరసింహారావు,వీర మహిళ బాగుల ప్రమీల రాణి, హెచ్చరించారు.రేఖపల్లి తెలుగు దేశంపార్టీ కార్యాలయం లో సోమవారం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు,అధ్యక్షతనలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోరు ఉందని,కథాని ఇష్టంవచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు.మీరు గానీ మీఅధినేతగానీ ఏనాడైనా పోలవరం నిర్వాసితుల గురించి మాట్లాడారా? కనీసం ఒక్క కాలనీ అయినానిర్మాణం చేశారా?మీరేందుకు ఈరోజు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని వారు ప్రశ్నించారు.వాపును చూసి బలంఅనుకుంటే పొరపాటు తప్పదని హెచ్చరించారు.ఒక ప్రక్క అధికారులు,జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,ప్రజాప్రతినిధులు వరద ప్రాంతాల్లో సహాయ సహాకారాలు అందిస్తూ రాత్రి పగలు కష్టపడు తుంటే నోరుఉంది కథాని మితిమీరి మాట్లాడితే ఊరుకో మని హెచ్చరించారు.సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రం అభివృద్ధిపథంలో ముందుకెళ్తుందని వివరించారు. చింతూరు ఏరియా ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దారని కనిపించడం లేదాని వారు ప్రశ్నించారు. ప్రజలు నిన్ను తిరస్కరించారు.ఆదిగుర్తు పెట్టుకొని మాట్లాడు అంతేకానీ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తే అంతకన్నా ఎక్కువ మాట్లాడగలమని చురకలు అంటిం చారు.ఈ సమావేశంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

- స్థానిక సర్పంచ్ పిట్టా రామారావు



**వి.ఆర్.పురం పెన్.పవర్. ఆగస్టు.25**
మండలంలోని చిన్నమట్టపల్లి గ్రామపంచాయతీ ప్రత్తిపాక ,గుండుగూడెం,చింతరేగుపల్లి, తుష్టివారిగూడెం,కన్నాయి గూడెం రేషన్ కార్డు ప్రకారం కందిపప్పు,ఉల్లిపాయలు, బంగాళదుంపలు,మంచినూని,పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో స్థానిక సర్పంచ్ పిట్టా రామారావు,స్పెషల్ డిప్యూ టీ కలెక్టర్ చంద్రశేఖర్,పీసా ఉపాధ్యక్షులు జయ రాజు, ముత్యాల మురళి,సోడి రామారావు,వార్డ్ మెంబర్ గుటా ల నవీన్ కుమార్,గుటాల ముత్యాల రావు,ఉయిక రవి, బాగుల మరిడి,కోట్ల బాలరాజు,బాగుల వెంకటర మణ, కోట్ల సత్యనారాయణ చైర్మన్ విద్య కమిటీ ,వి.ఆర్.ఓ, వినోద్,వి.ఆర్.ఏ ,ప్రసాద్ సచివాలయం సిబ్బంది గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ ఆగస్టు 25:** తాడేపల్లిగూడెం 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ బాషా సోమవారం తీర్పు ఇచ్చారు. వివరాల్లోకి వెళితే, 2018లో సహజీవనం చేస్తున్న మహిళను అనుమానంతో హత్య చేసిన చవలపాటి శ్రీను (39), పట్టింపాలెం గ్రామం కు జీవిత ఖైదుతో పాటు పదివేల రూపాయలు జరిమానా విధించారు.

కేసు వివరాలు: ముప్పిడి కుమారిని మంచం చెక్కతో కొట్టి హత్య చేసిన నిందితుడిపై గ్రామ వీఆర్వో ఫిర్యాదు మేరకు పోలీస్ విచారణ జరిపి చార్జ్‌షీట్ దాఖలు చేశారు.

**తీర్పులో కీలకంగా:**

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుసులూరి శివ రామకృష్ణ వాదనలు వినిపించగా, సాక్షులను సమయానికి కోర్టుకు హాజరుపరిచిన రూరల్ సి.ఐ భీమేశ్వర రవికుమార్ బృందాన్ని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, అభినందించారు.

# జిల్లా తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం







**అమలాపురం. పెన్ పవర్ ఆగస్టు 25 :**డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సత్యనారాయణ గార్డెన్స్ నందు జరిగిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు,

జిల్లా పార్టీ అధ్యక్షురాలు, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంత కుమారి అధ్యక్షతన సమావేశం జరిగింది.

ఈ కార్యక్రమానికి పరిశీలకులు, ముఖ్య అతిథులుగా రాష్ట్ర మైనింగ్ , ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర , ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డిసిఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, బొల్లా సతీష్, పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, జిల్లా మంత్రి వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు, పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు, మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు, గన్నవరం నియోజకవర్గం కన్వీనర్ నామన రాంబాబు, దాసరి వీరవెంకట సత్యనారాయణ, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, అమలాపురం నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి బాబు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, కంకటాల రామం,రాష్ట్ర వాణిజ్య విభాగం కర్రి రామస్వామి, రోళ్ళపాలెం సొసైటీ అధ్యక్షులు మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయ వెంకటలక్ష్మి బాబ్జి, మాడ మాధవి మాజీ ఎంపీపీ ఈశ్వరరావు, టిడిపి నాయకులు గంధం పల్లంరాజు, మాజీ కౌన్సిలర్ దున్నలా దుర్గా, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, ఉప్పలగుప్తం మండలం టిడిపి అధ్యక్షులు అరిగేలా నానాజీ, చిల్లా జగదీశ్వరి, మాజీ జడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ, ఆకెటి పెద్ద, వేగిరాజు వెంకటరాజు, గంధం శ్రీను, నల్లా చిట్టి, వలవల శివరావు, చింతా శంకరమూర్తి,మాజీ శాసనసభ్యులు,జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు,రాష్ట్ర పార్టీ ప్రతినిధులు,అనుబంధ సంస్థల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు , రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్లు,నియోజకవర్గాల పరిశీలకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.













# తనిఖీల్లో దొరికిపోయారు

- వైకాపా ప్రభుత్వ హయాంలో తప్పుడు దృవపత్రాలతో పింఛన్లు
- పున పరిశీలనలో బయటపడిన అక్రమాలు

**ఏలూరు ఆగస్టు 25 పెన్ పవర్ :** ఏలూరు నగరంలోని ఓ డివిజన్ లో 10, మరో డివిజన్లో 12 ఇలా ప్రతి సచివాలయం పరిధిలోనూ బోగస్ పింఛన్లు రద్దు చేశారు. వైకాపా ప్రభుత్వ హయాంలో వేలమంది తప్పుడు దృవపత్రాలతో పింఛన్లు పొందారు. వాస్తవ పరిస్థితులు పరిశీలించి అనర్హులను ఏరి వేసేందుకు ఇటీవల తనిఖీలతో పాటు వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ ఫలితాల ఆధారంగా కొన్ని పింఛన్లలో మార్పులు చేసి బోగస్ వి రద్దు చేసేందుకు అధికారులు ఇటీవల చర్యలు చేపట్టారు.

-వైకాపా ఐదేళ్ల పాలనలో ఆ పార్టీ నాయకులు దివ్యాంగులకు ఇచ్చే సదరం ద్రవపత్రాల జారీలో చేతివాటం ప్రదర్శించిన విషయాన్ని పింఛన్ దారులే చెప్పడం గమనార్హం. ధ్రువపత్రాలకు కొందరు రూ. పదివేల నుండి 25 వేల వరకు దళారులకు ఇచ్చారు. అధికారం వినియోగించి వైద్యాధికారులను ప్రభావితం చేసి సదరం పత్రాలు జారీ చేయించారన్న ఆరోపణలు ఉన్నాయి.ఎట్టకేలకు అది తేటతెల్లమైంది. జిల్లా వ్యాప్తంగా 30 వేలకు పైగా దివ్యాంగ పెన్షన్ ఉండగా వాటిలో 8 వేలు బోగస్ వి ఉన్నట్లు గుర్తించి రద్దు చేశారు. వీటిలో అధిక శాతం వినికిడి లోపం ఉందని పింఛన్లు పొందుతున్న వారివే ఉన్నాయి. లోపం లేకపోయినా సదరం ధ్రువపత్రాలు పొంది కొన్నేళ్లుగా వీళ్లంతా పింఛన్లు పొందుతున్నారు. అయితే అంగవైకల్యం నిర్ధారణకు అత్యాధునిక పరికరాలు ఉపయోగించి పరీక్షలు చేయగా, చాలామందికి సక్రమంగా వినిపించడాన్ని వైద్యాధికారులు గుర్తించారు. కొందరు వైకల్యం లేకపోయినా కాళ్లు పనిచేయడం లేదని చేయి విరిగిందని చెప్పి పింఛన్లు పొందుచున్నారు.

-ఆరోగ్య పింఛన్లలో కూడా చాలామంది అనర్హులు ఉన్నట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. గుంటూరు విజయవాడ మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రులు నుండి ముగ్గురు చొప్పున 9 మంది మూడు బృందాలుగా ఏర్పడి, రూ. 15 వేలు పింఛను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి తనిఖీలు చేశారు. సుమారు రూ.15 పింఛన్లు 5 వేల వరకు వాటిలో సుమారు 1000 దివ్యాంగ పెన్షన్ లు గా మార్పు చేశారు. ఇకపై వారికి రూ.6వేలు మాత్రమే వస్తుంది. దివ్యాంగ పెన్షన్లు పొందుతున్న వారిలో 1500 మందికి అసలు వైకల్యమే లేదు. కానీ వయస్సు విద్య వృద్ధాప్య పెన్షన్ వచ్చే అవకాశం ఉన్నందున వారికి మార్పు చేశారు.

**అప్పీలుకు అవకాశం**

నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా వైద్యులు సగరం ధ్రువపత్రాలు పున పరిశీలన లో భాగంగా పరీక్షలు చేసి కలిగిన పింఛన్లను నిర్ధారించారు. అయితే అర్హత ఉన్నా తమ పింఛన్ రద్దయిందన్న భావన ఉంటే వారి గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కూటమి ప్రభుత్వం కల్పించింది.అదే గ్రామాల్లో అయితే ఎంపీడీవో, పట్టణాల్లో అయితే మున్సిపల్ కమిషనర్ ను, కలసి అపీలు చేసుకోవచ్చు.



ఇటీవల అధికారులు పెన్షన్లపై పునపరిశీలన చేసి అన్ని విధాలా ఆరోగ్యంగా ఉన్నవారు కూడా పింఛన్లు పొందుతున్నట్లు తమ పరిశీలనలో తేలిందని పేర్కొన్నారు. అనర్హులకు పింఛన్లు అందుతున్నాయనే విషయాన్ని నిర్ధారించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నకిలీ పింఛన్లనే తొలగించాలని, ఏ ఒక్క దివ్యాంగ పింఛన్ దారుకు పింఛన్ రద్దు కాకూడదని స్పష్టం చేశారు.

# బిజెపి విస్తృతస్థాయి సమావేశం





- కోనసీమ కు రైలు తీసుకురావడమే లక్ష్యం
- కోనసీమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి
- కొబ్బరి చెట్లు ఎక్కే వారికి భీమా
- అమలాపురం సారధ్యం శోభా యాత్ర లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్

**అమలాపురం. పెన్ పవర్ ఆగస్టు 25:** సోమవారం అమలాపురం పట్టణం గడియార స్తంభం సెంటర్ నుంచి సారధ్యం యాత్ర నిర్వహించారు. గడియార స్తంభం వద్ద నుంచి కాపు కళ్యాణమండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో భారీ గా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కాపు కళ్యాణ మండపం వద్ద జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన బీజేపీ నాయకులు, కార్యకర్తలకు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొని మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త ప్రతీ బూత్ లో పర్యటించాలి. బీజేపీ కి ఒక కార్యకర్త కోసం 60 కిలోమీటర్లు వెళ్లిన చరిత్ర ఇదే ప్రాంతానికి చెందిన వారణాశి నారాయణరావు కు ఉంది అన్నారు. కార్యకర్తల ఆధారంగా పార్టీని అభివృద్ధి చేయాలి. రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. రైల్వే జోన్ ఇచ్చాం, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రతీ గ్రామానికి రోడ్లు వేస్తున్నాం, రాష్ట్ర అభివృద్ధి బీజేపీ అభివృద్ధి అన్నారు. జల జీవన్ మిషన్ 50 వేల కోట్లు ఇవ్వబోతున్నాం అని అన్నారు. అంబేద్కర్ జిల్లా యొక్క రూపు రేఖలు మార్చాలన్నారు. ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్ భారత్ నిర్మాణ్ ద్వారా ప్రతీ గ్రామానికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ సేవకు అన్నదానానికి పేరుగాంచిన డొక్కా సీతమ్మ కి నివాళులు అర్పించి పర్యటన ప్రారంభించడం జరిగిందన్నారు. 140 కోట్ల సంక్షేమం కోసం, బాగు కోసం నిరంతరం ప్రధాని మోడీ కృషి చేస్తున్నారు. నరేంద్ర మోడీ అనేక పథకాల ద్వారా మన గ్రామం లోని మన ఇంటికి వచ్చారు. అనేక భీమా పథకాలు పెట్టారు. పేద వారి కోసం ఆలోచించే నేత ప్రధాని మోడీ. ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా అనేక సీసీ రోడ్లు, కాలువల అభివృద్ధి, ప్రతీ పంచాయతీ కి నేరుగా నిధులు ఇచ్చారన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి నేరుగా ఎకౌంట్ కి వచ్చే విధంగా చేశారన్నారు. కాకినాడ - కోటిపల్లి రైల్వే లైన్ పూర్తవుతుంది అన్నారు. త్వరలో అమలాపురం రైల్వే స్టేషన్ కల నెరవేరుతుందని అన్నారు. కత్తిపూడి నుండి ఒంగోలు వరకు జాతీయ రహదారి నిర్మితమవుతుంది అన్నారు. రోడ్ల నిర్మాణం ద్వారా మన ప్రాంతం రూపు రేఖలు మారబోతున్నాయి. కోనసీమ కొబ్బరికి ప్రసిద్ధి. చమురు, ఉప్పుటేరు కారణంగా కొబ్బరి పంటకు నష్టం జరుగుతుంది. కోకోనట్ కి అనేక అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుంది. కొబ్బరి కి మద్దతు ధర పెరిగే విధంగా కృషి చేస్తున్నాం. కొబ్బరితో అద్భుత మైన ప్రొడక్ట్స్ తయారు చేస్తున్నారు. అనేక రకాల సైక్లోన్ కారణంగా కోనసీమ నష్టపోతుందన్నారు. తల్లి పేరిట ఒక వృక్షం పాతుదాం అన్నారు. తాటి చెట్టు ఎక్కే వారికి కొత్త ఇన్సూరెన్స్ పథకం కేంద్రం తీసుకు వచ్చిందన్నారు. మన జెండా మన వూరు కార్యక్రమం తీసుకు వస్తున్నాం. ఆగస్టు 30 న విజయవాడ జరిగే సంచార జాతులు స్ఫూర్తి కార్యక్రమం విజయవంతం చేయాలి అన్నారు. సమావేశం కి ముందు అక్కడ ఏర్పాటు చేసిన కొబ్బరి పీచు తో తయారు చేసిన కళాకృతులను, బొమ్మలను పరిశీలించి, అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా, అమలాపురం పట్టణ అధ్యక్షులు అయ్యాల భాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్, మాజీ జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు, రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా ఇంచార్జీ పొట్లూరి రామ్మోహనరావు, గుంటూరు జిల్లా ఇంచార్జీ తమనంపూడి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, అనకాపల్లి జిల్లా ఇంచార్జీ కర్రి చిట్టిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకరమెల్లి శ్రీనివాసరావు, కొప్పనాతి దత్తాత్రేయ, సలాది వీరబాబు, ఉపాధ్యక్షులు మాలే శ్రీనివాస్ నగేశ్, గనిశెట్టి వెంకటేశ్వరరావు, కొప్పన లక్ష్మి, కొత్తపల్లి శ్రీదేవి, చాట్రాతి జానకి రాంబాబు, అడపా శ్రీనివాస్, చిలకమర్రి కస్తూరి, చొల్లంగి త్రినాధ్, గ్రంధి నానాజీ, మోకా సుబ్బారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## గ్రామీణ రహదారులకు మహర్దశ

- ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ





**అంబాజీపేట, పెన్ పవర్, ఆగస్టు,25:** గ్రామీణ ప్రాంతంలో రహదారులను పట్టణాలకు కలుపుతూ నాబార్డ్ నిధులు మంజూరు కావడం ఆనందదాయకమని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. సోమవారం మాచవరం పంచాయితీ పరిధిలోని కొర్లపాటి వారి పాలెం లో రూ .1.1 కోట్లతో నిర్మించతలపెట్టిన సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబాజీపేట ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ నుండి కొర్లపాటి వారి పాలెం మీదుగా హైస్కూల్ రోడ్డు వరకు రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. దీంతోపాటు 430 మీటర్ల డ్రైన్ ను ఏర్పాటు చేస్తారని తెలిపారు. అనంతరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ను నాయకులు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర జల వనరుల శాఖ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, అంబాజీపేట సొసైటీ చైర్మన్ అరిగెల సూరిబాబు, నాయకులు కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు (ఢిల్లీ), సుంకర బాలాజీ, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, సుంకర నాయుడు, మాజీ జెడ్పిటిసి సభ్యులు బొంతు పెదబాబు, అరిగెల బలరామమూర్తి, ఏఎంసీ డైరెక్టర్ మట్టపర్తి సోమేశ్వరరావు, కొర్లపాటి బాపిరాజా ప్రదీప్ కుమార్, పంచాయతీ రాజ్ డిఈ అన్యం రాంబాబు తదితర పాల్గొన్నారు.

## ఎన్నికల పరిశీలకులు రఘురామరాజుకు సత్కారం



**పెన్ పవర్ ఆగస్టు 25:** అమలాపురం పార్లమెంట్ పరిధి తెలుగుదేశం పార్టీ సంస్థాగత పార్టీ నిర్మాణానికి పార్టీ, అనుభంద సంఘాల క్యాడర్ ఎన్నికలకు అబ్సర్వర్, పరిశీలకులు గా విచ్చేసిన జి. రఘురామరాజు రాష్ట్ర టిఎన్ యుసి ప్రెసిడెంట్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మెన్ కు అమలాపురం సత్యనారాయణ గార్డెన్ లో ఆహ్వానం పలుకుతు టిఎన్టియుసి సభ్యులు రాజమండ్రి నుండి టిఎన్టియుసి అధికార ప్రతినిధి శ్రీనివాసరావు, అమలాపురం టిఎన్ టి యు సి క్యాడర్ వలవల శివరావు, సూర్యామోహనరావు, అడ్డాల శంకర్రావు పూల బొకే అందజేసి దుస్సాలువ తో సత్కరించారు.

# రాష్ట్రాల మధ్య పోటీ తత్వాన్ని పెంచేందుకే ట్రేడ్ సర్వే

**జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి**



**అమలాపురం .పెన్ పవర్ ఆగస్టు 25:** పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం సృష్టిచేందుకుగాను వివిధ రాష్ట్రాల మధ్య పోటీ తత్వాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ సర్వే నిర్వహిస్తోందని, జిల్లా జా యింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి పేర్కొన్నారు. సోమవారం ప్రజా వేదిక కార్యక్రమంలో ఆమె అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫిబ్రవరి 1 వ 2024 నుంచి 15 ఫిబ్రవరి 2025 మధ్య వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా సేవలను అందుకున్న యూనిట్లకు ఫోన్ కాల్ ద్వారా గాని వాట్సాప్ మెసేజ్ ద్వారా కానీ వివరాలు సేకరించనున్నారు. ఈ విషయాన్ని వివరించేందుకుగాను 17 ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి వివిధ శాఖల సేవలు అందుకున్న వారు కూడా హాజరయ్యారన్నారు. వీరందరినీ సరైన పాజిటివ్ సమాధానం చెప్పి రాష్ట్ర ప్రభుత్వం మరింత మంచి ర్యాంకు పొందేందు కు తోడ్పాటు నందించవ లసినదిగా ఆమె కోరారు. 2016 నుండి 2021 దాకా ఆంధ్రప్రదేశ్ ఈఓడిబి ర్యాంకింగ్ లో ప్రథమ స్థానంలో ఉందనీ 2022 సంవత్సరంలో నిర్వహించిన సర్వేలో మొదటి ఐదు స్థానాల్లో ఉందనీ, ఈ మొదటి స్థానాన్ని నిలబెట్టు కునేందుకు కృషి చేయాలని కోరారు .కమిషనరేట్ ఆఫ్ ఇండస్ట్రీస్ నుంచి వచ్చిన అధికారి నరేంద్ర కుమార్, ఈ సర్వే విధి విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటే షన్ ద్వారా అధికారులకు అవగాహన పెంపొందించారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా సేవలు పొందిన వారి నుండి కూడా ప్రజాభిప్రాయాన్ని క్యూ ఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసిన నమోదు చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమ అధికారి అరుణ, సహాయ సంచాలకులు శివరాం ప్రసాద్ పరిశ్రమల ప్రోత్సాహక అధికారి మాధురి తదితరులు పాల్గొన్నారు.

## మార్స్ కంప్యూటర్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ






**ఏలేశ్వరం, పెన్ పవర్ ఆగస్టు 25:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మార్స్ కంప్యూటర్ కోచింగ్ సెంటర్ మరియు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేయడం జరిగింది. మార్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత అడపా దుర్గారావు నేతృత్వంలో గత 13 సంవత్సరాలుగా రసాయనిక విగ్రహాలు వద్దు మట్టి విగ్రహాలు ముద్దు అనే నినాదంతో ఉచితముగా 900 మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం జరిగింది. కోరాడ రాజు , కటకం కిరీటి, ప్రగడ మధు, కర్రి చైతన్య , నూకరత్నం, రత్నం, వెంకీ, చంటిబాబు, తదితరులు పాల్గొన్నారు

## నేటితో ముగియనున్న.....

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 25:** ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కొరకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ కు గడువు ఆగస్టు 26 తో ముగుస్తుందని ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సునీత సోమవారం ప్రకటించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల కొరకు ఆగస్టు 26 ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ కు చివరి తేదీగా ఉన్నత విద్యాశాఖ ప్రకటించినదని ,విద్యార్థులందరు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బి.యస్సి ( బొటాని ) బి.యస్సి (కంప్యూటరు సైన్స్ ), బి. యస్సి ( కెమిస్ట్రి ) బి ఏ (ఎకనామిక్స్ ) బి. కాం ( కంప్యూటరు) కోర్సులందు ప్రవేశాలకు అవకాశం ఉన్నదని తెలిపారు . ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులు డిగ్రీ ప్రవేశాలకు అర్హులని, కళాశాల లో నేరుగా ప్రవేశాలు పొందే అవకాశం కూడా కల్పించదమైనదని ప్రిన్సిపల్ డా. సునీత ఆ ప్రకటనలో తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి కళాశాలలో స్మార్ట్ క్లాస్ రూమ్ లు, అదనపు కంప్యూటరలతో లాబ్స్ వంటి ఆధునిక సౌకర్యాలు ఉంటాయని ప్రధాన మంత్రి ఉచ్చతర శిక్షా అభియాన్ పథకం లో భాగంగా 5 కోట్లు రూపాయలతో కళాశాల నందు అభివృద్ధి కార్య క్రమాలు జరుగుతున్నాయని , ఈ సౌకర్యాలన్ని కళాశాలలో ప్రవేశం పొంది ఉపయోగించు కోవాలని ఆమె కోరారు. ది. 26-08-2025 సాయంత్రం 5 గంటల లోపు కళాశాలకు నేరుగా ఒరిజినల్ సర్టిఫికెట్లతో వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకొన్న విద్యార్థినీ, విద్యార్థులకు ఫీజు వివరాలు... ఓ.సి-విద్యార్థులకు 400 రూపాయలు బి.సి- విద్యార్థులకు 300 రూపాయలు, ఎస్సీ, ఎస్టి విద్యార్థులకు 200 రూపాయలు రిజిస్ట్రేషన్ రుసుము కళాశాల ఉచితంగా చెల్లిస్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి...డాక్టర్ దుర్గాప్రసాద్.



**ఎటపాక, పెన్ పవర్, ఆగస్టు25:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ సోమవారం పత్రిక ప్రకటన లో తెలిపారు. వర్షాకాలం కారణంగా అంటు వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున గ్రామీణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అలాగే వ్యతులు పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. వేడి పదార్థాలు మాత్రమే తీసుకోవాలి అని కాచి చల్లార్చిన నీరు త్రాగాలి అని లేకపోతే టైఫాయిడ్ మలేరియా వంటి జ్వరాల తో పాటు వాంతులు విరేచనాలు వంటి వ్యాధులు వస్తాయి అని అన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అలాగే మురికి నీరు నిల్వ లేకుండా చూడాలి అని అన్నారు. ఖాళీ టైరులు ,వస్తువుల్లో మురికి గుంటల్లో నీరు నిల్వ లేకుండా చూడాలి అని లేనియెడల దోమ లార్వలు వృద్ధి చెంది క్రమేపీ దోమలు పెరుగుతాయి అని పేర్కొన్నారు. అందు వల్లన వాటి లో నీరు నిల్వ లేకుండా చూడాలి అని అన్నారు. మురికి నీరు నిల్వ ఉన్న చోట వెస్ట్ ఆయిల్ పోయాలి అని అన్నారు. అలాగే క్లోరిన్ ట్యాబ్లెట్ పంపిణీ చేయడం జరిగింది అని పేర్కొన్నారు. ముఖ్యంగా దోమ తెరలు అందరు తప్పక వాడాలి అని వ్యక్తి గత పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి సూచించారు.

# సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదు





## జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం.పెన్ పవర్ ఆగస్ట్ 25:** అర్జీలు పునరావృతం కా కుండా నిర్దేశ సమయంలో నాణ్యతతో పరిష్కరిస్తూ ప్రజల నుండి స్వీకరించే ఆర్జీలు పునరావృతం కాకుండా చూడాలని, నిర్దేశ సమయంలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలె క్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్ర మంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ టి. నిషా%శీ%తి అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి సుమారుగా 190 అర్జీలను స్వీకరించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో మంచి ఫలితాలు సాధించ డంతో పాటు ప్రజా సమస్య లకు సంబంధించిన ఆర్జీలపై ప్రత్యేకంగా దృష్టిసారించి గడువులోగా పరిష్కరించేందుకు బృంద స్ఫూర్తితో పని చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా నిబద్ధతతో అర్జీల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు.అర్జీల విషయంలో ఎట్టి పరిస్థితుల్లో నూ ఏ రూపం లోనూ నిర్ల క్ష్యం, కనిపించ కూడదని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఫిర్యా దులు పరిష్కారానికి సంబం ధించి అధికారులు లాగిన్ లో పూర్తిస్థాయిలో పరిజ్ఞానాన్ని అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. అర్జీదార్ల సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయిలోకి వెళ్ళి పరిశీలన చేయాలన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ మండల,డివిజన్ స్థాయిలో స్వీకరించ బడిన ఫిర్యాదుల పరిష్కారంలో సరైన జవాబుదారితనంతో ఉండాలన్నారు.పరిష్క రించిన అనంతరం సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వచ్చి వారు ధృవీకరించబడిన అనంత రం ఫిర్యాదులను ముగిం చాలని సూచించారు. అలా చేయడం వలన సంబంధిత శాఖల అధికారులకు మండల స్థాయిలో జరిగే ఫిర్యాదులపై పూర్తి అవ గాహన, వారు ఇచ్చిన ఎండార్స్మెంట్ పై క్వాలిటీ తెలుస్తుందన్నారు. అర్జీలు పరిష్కారంలో నాణ్యత కనబరచాలన్నారు. అర్జీలు రీఓపెన్ లేకుండా శ్రద్ధ వహిం చాలన్నారు.అర్జీల పరిష్కారం లో ఎటువంటి అలసత్వం వహించిన సహించేది లేదని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజా సమ స్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ తో పాటుగా డి ఆర్ ఓ కె మాధవి, డ్వామా పిడి ఎస్ మధుసూదన్, సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ, డి ఎల్ డి వో లు రాజేశ్వరరావు త్రినాధరావు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# ఉత్సవాలకు మట్టి గణపతి ని ఉపయోగించాలి

జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్





**అమలాపురం.పెన్ పవర్ ఆగస్టు 25 :**పర్యావరణానికి ముప్పు హాని కలిగించకుండా గణపతి ఉత్సవాలను జరుపు కోవడానికి మట్టి గణపతి విగ్రహాలను ఉపయోగించడం మంచి పద్ధతని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలకు మట్టి ప్రతిమలను ఉపయోగించాలంటూ రూపొందించిన వినాయక చవితి ప్రచార గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి గణపతి విగ్రహాలను వాడటం వల్ల పర్యావరణ హితానికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. మట్టి విగ్రహాలు నీటిలో సులభంగా కలిసిపోతాయనీ తదనుగుణంగానదులు, చెరువులు, సముద్రాలు కలుషితం కావన్నారు..
ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్ర హాలలో ఉండే రసాయనాలు నీటిలో ఉండే చేపలు,ఇతర జీవులకు హాని చేస్తాయన్నారు.మట్టి విగ్రహాలు ఆ ముప్పును నివారిస్తాయి. రంగుల కోసం వాడే రసాయనాలు మానవ ఆరోగ్యానికి కూడా మంచివి కావనీ,మట్టి విగ్రహాలకు సహజ మైన రంగులు వెజిటబుల్ డైస్ వాడతారు కాబట్టి ఎలాంటి హాని ఉండదన్నారు. ఇప్పుడు చాలా చోట్ల మట్టి గణపతులు అందు బాటులో ఉన్నాయని. మీరు వాటిని కొనుగోలు చేయడం ద్వారా స్థానిక కళాకారులను కూడా ప్రోత్స హించినట్టు అన్ని విధాలా ప్రోత్సహించినట్లు ఉంటుం దన్నారు.మట్టి గణపతు లను ఉపయోగించడం అనేది ఒక మంచి సంప్రదాయమన్నారు. దీనిని అందరూ పాటిస్తే మన పర్యావరణాన్ని,మన సంప్రదాయాలను రెండింటినీ కాపాడుకున్న వారమవుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ బి. శ్రీ పణీత సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు





**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 25 :** నీటి వసతులున్న వ్యవసాయ క్షేత్రాల్లో ఆయిల్ పామ్ తోటలు సాగు చేస్తే రైతులు అధిక లాభాలు పొందవచ్చని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. ఉద్యానవన శాఖ, పతంజలి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆయిల్ పామ్ సాగుపై సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడితో పాటు రెట్టింపు ఆదాయం లభిస్తుందని, ఆయిల్ పామ్ పంట ప్రకృతి వైపరీత్యాలను సైతం తట్టుకుంటుందని తెలిపారు. చీడపీడల బెడద తక్కువగా ఉంటుందని, ఎకరానికి 8 నుంచి 12 టన్నుల వరకు దిగుబడి వస్తుందని, సుమారు రూ.లక్ష వరకు ఆదాయం వస్తుందన్నారు. పామాయిల్ పంటలో మూడు సంవత్సరాల పాటు ఇతర అంతర పంటలను సాగు చేసుకోవచ్చని తెలిపారు. మూడున్నర ఏళ్లకు పంట ప్రారంభమవుతుందని, 30 ఏళ్ల వరకు దిగుబడి ఇస్తుందని వివరించారు. నీటివసతి ఉన్న ప్రతీ రైతు పంటను సాగు చేసుకోవచ్చని తెలిపారు. రైతులు పామాయిల్ సాగు చేసే దిశగా కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, రైతులకు పెట్టుబడి ప్రోత్సాహం కింద సబ్సిడీ అందజేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి జి.వి.వి. ప్రసాద్, హెచ్ఆర్ఎస్ శాస్త్రవేత్తలు డాక్టర్ జానకి, డాక్టర్ సునీత, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ నల్లి దైవకుమార్, మండల ఉద్యానవన శాఖాధికారిణి కె. సత్య శైలజ, మండల వ్యవసాయాధికారి కొమ్మోజు సంజయ్ కుమార్, పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, మాజీ ఏఎంసి చైర్మన్ పాలకుర్తి శ్రీనుబాబు, పతంజలి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ హెడ్ (ప్లాంటేషన్స్) వి. పట్టాభిరామిరెడ్డి, ఏజిఎం డి. రవీంద్ర, ఏఎంసీ డైరెక్టర్ గుత్తుల సూర్యావతి శ్రీనివాస్, కట్టమూరు నీటి సంఘం అధ్యక్షుడు మాదిరెడ్డి రామకృష్ణ, సానిపిన రామకృష్ణ, మేడిది శ్రీనివాస్, ఏలేటి సుబ్బారావు, మద్దిపూడి వెంకటేశ్వరరావు, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మరిడమ్మ హుండీ ఆదాయం లెక్కింపు



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 25 :** పెద్దాపురం పట్టణంలో భక్తులపాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న మరిడమ్మ అమ్మవారి హుండీల ఆదాయాన్ని దేవాదాయ ధర్మాదాయ, రెవెన్యూ, పోలీస్ అధికారుల సమక్షంలో సోమవారం లెక్కించినట్లు మరిడమ్మ అమ్మవారి దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి తెలిపారు. 34 రోజులు కాలానికి హుండీల ద్వారా రూ.13,82,449, అలాగే అన్నదాన హుండీ ద్వారా రూ. 16,516
మొత్తం రూ. 13,98,965 ఆదాయం సమకూరిందని తెలిపారు. ఈ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చింతపల్లి శ్రీహర్ష, జెవిఓ వి.వి. పల్లంరాజు, తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీ ప్రసాద్ చే మట్టి గణపతి విగ్రహాల పంపిణీ




**అమలాపురం.పెన్ పవర్ ఆగస్టు 25 :**రానున్న వినాయక చవితిని పురస్కరించుకొని అమలాపురం ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం అమలాపురం గాంధీ సెంటర్ వినాయకుడి గుడి వద్ద ఏర్పాటుచేసిన వందలాది మట్టి వినాయకుని విగ్రహాలను ఉచిత పంపిణీ కార్యక్రమంలో అమలాపురం డి.ఎస్.పి టి ఎస్ ఆర్ కే ప్రసాద్ పాల్గొని భక్తులకు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకుని పూజించి కాలుష్యాన్ని తగ్గించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ పీ వీరబాబు ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు నంబూరి విశ్వనాథం,అధ్యక్షుడు యర్రమిల్లి విశ్వేశ్వరరావు, కార్యదర్శి నూలు సూర్య ప్రభాకర్ రావు, కోశాధికారి శ్రీకాకోలపు రాంపండు సంఘ కో ఆర్డినేటర్ నంబూరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి వరదా రాంబాబు,
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు వరదా సూరిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# కృత్తివెంటి పేర్రాజు పంతులు నిస్వార్థ సేవలు స్ఫూర్తిదాయకం : మంత్రి సుభాష్







**రామచంద్రపురం, పెన్ పవర్,ఆగస్టు 25:**సమాజ శ్రేయస్సు కోసం స్వలాభం ఆశించకుండా తన యావదాస్తిని విద్యాభివృద్ధి కోసం దానం చేసిన శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు సేవలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.
సోమవారం రామచంద్రపురంలోని శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు విద్యా ప్రాంగణంలో జరిగిన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్‌గా సలాది వెంకటప్ప నాయుడు (నాయుడు మాస్టర్), సభ్యులుగా మార్నీ సుబ్బారావు, కొండపల్లి చిరంజీవి రవికుమార్, బాలాంత్రపు లక్ష్మి సరస్వతి, శిరిగినీడి దుర్గ ప్రసాదరావు, అంపోలు వరలక్ష్మి, నరాల సురేష్, బండి సత్యవాణి, ముచ్చుమిల్లి సుజాత ప్రమాణ స్వీకారం చేశారు. వేదపండితుల ఆశీర్వచనాల మధ్య దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ ఆర్. బాలాజీ రామ్ ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు.
మంత్రి సుభాష్ మాట్లాడుతూ, "పేర్రాజు పంతులు 96 ఎకరాల భూమిని ట్రస్టుకు దానం చేయడం అనేకరికి ఆదర్శం. ఆయన ఇచ్చిన నిస్వార్థ దానం లక్షలాది మంది విద్యార్థుల అభివృద్ధికి దోహదపడుతోంది" అన్నారు. పాలిటెక్నిక్, వెటర్నరీ, జూనియర్, డిగ్రీ కళాశాలల ద్వారా విద్యావ్యాప్తి జరుగుతోందని, పేర్రాజు పంతులు ఆశయాలను నూతన పాలక కమిటీ నెరవేర్చాలని సూచించారు. డిగ్రీ కళాశాలకు ఆయన పేరు పెట్టేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.
నూతన చైర్మన్ వెంకటప్ప నాయుడు మాట్లాడుతూ 36 ఏళ్ల పాటు ఉపాధ్యాయుడిగా పనిచేసిన అనుభవంతోనే ట్రస్ట్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ నూతన పాలకవర్గం పేర్రాజు పంతులు ఆశయాలను నిజం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు, విద్యాసంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూరియా, కాంప్లెక్స్ ఎరువుల సరఫరాలో దుర్వినియోగం జరగకుండా కఠిన చర్యలు





- కలెక్టర్ పి ప్రశాంతి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఆగస్ట్ 25:** సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆధ్వర్యంలో ఎరువుల రిటైల్ డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రబీ సీజన్‌కు అవసరమైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులను ప్రభుత్వం సరఫరా చేసిందని, కానీ అవసరం లేకున్నా అధిక మొత్తంలో యూరియా కొనుగోలు చేసి నిల్వచేసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. రైతులకు ఎరువులు విక్రయించే సమయంలో పూర్తి వివరాలు సేకరించాలని, ఐవిఆర్ఎస్ ద్వారా రైతుల అభిప్రాయాలు సేకరించబడుతున్నాయని తెలిపారు. యూరియా ఒక్క బస్తాకు ప్రభుత్వం రూ.266 ల ధర నిర్ణయించి సబ్సిడీతో అందుబాటులో ఇస్తోందని, వాస్తవ ధర రూ.2,300 పైగా ఉంటుందని కలెక్టర్ వివరించారు. యూరియా దేశీయంగా ఉత్పత్తి కాదని, విదేశాల నుంచి దిగుమతి చేస్తున్నందువల్ల జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఇది సంబంధించిన అంశమని కలెక్టర్ స్పష్టం చేశారు. అధిక వినియోగం, హార్టికల్చర్ పంటల్లో దుర్వినియోగం, అలాగే కంపెనీలు, హోల్ సేల్ వ్యాపారులు కాంప్లెక్స్ ఎరువులను బలవంతంగా అమ్మే ప్రయత్నాలు ఆగాల్సిన అవసరం ఉందని తెలిపారు. అటువంటి వత్తిడి చర్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలకు విరుద్ధమని, ఎవరు అలాంటి చర్యలకు పాల్పడినా వారి వివరాలు అధికారులకు అందించాలని సూచించారు. కలెక్టర్ హెచ్చరిస్తూ, అవసరానికి మించి ఎరువులు కొనుగోలు చేసినా, నిల్వ చేసినా లేదా రైతులను ప్రభావితం చేసేలా బలవంతపు అమ్మకాలు చేసినా కఠిన చర్యలు తప్పవని అన్నారు. వ్యవసాయ రంగంలో యూరియా వినియోగం జాతీయ ఆర్థిక వనరుల పరిరక్షణకు ముడిపడి ఉందని గుర్తుచేశారు. ఆర్.ఎస్.కే ద్వారా రైతు వారి వివరాలు అందచేస్తాం అని, అందుకు అనుసరించి అమ్మకాలు జరిపే విధానం అనుసరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవ రావు, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎన్.మల్లిఖార్జునరావు, వివిధ మండలాల డీలర్లు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ఎగ్ కార్ట్ లు ఎంతో ఉపయోగం.



**ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు.**

**మండపేట. పెన్ పవర్ .ఆగస్టు 25:** ఎగ్ కార్ట్స్ ద్వారా ఒక్కచోటే అన్ని రకాల గుడ్డు వంటకాలు రుచికరంగా, శుభ్రంగా, తక్కువ ధరకు లభించనున్నాయనీ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ఇది ఒక వైపు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తే, మరోవైపు ప్రజలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించనుందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కూటమి ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తోందన్నారు. ఈ దిశగా స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇందులో భాగంగా మహిళలకు ఉచితంగా ఎగ్ కార్ట్ యూనిట్లను అందిస్తోందన్నారు. రోజూ ప్రజలకు పోషకాహారంగా గుడ్ల వంటకాలు అందించడమే కాక మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగే అవకాశాన్ని కూడా ఈ పథకం కల్పిస్తోందన్నారు. మండపేట మండలం, జెడ్.మేడపాడు గ్రామానికి చెందిన భీమన్న ఆదిలక్ష్మి కి నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఈ అర్ పి ద్వారా ఉచితంగా అందజేసిన రూ.50,000/- లు విలువ గల "ఎగ్ కార్ట్" ను సోమవారం మండపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు లబ్దిదారునికి అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద ఒక్కో ఎగ్ కార్ట్ యూనిట్ విలువ దాదాపు రూ. 50,000 ఉంటుందన్నారు. ఇది పూర్తిగా ఉచితంగా మహిళలకు ఇస్తారన్నారు. నేషనల్ ఎగ్ కో–ఆర్డినేషన్ కమిటీ తో భాగస్వామ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 1,000 మంది మహిళలకు ఈ యూనిట్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, కోలుపోటి సత్యనారాయణమూర్తి, ఎపి పౌల్ట్రీ పరిశ్రమల ప్రధానకార్యదర్శి పడాల సుబ్బారెడ్డి, ఈదిపల్లి మంగరాజు, నూని వీర్రాజు, నెల్లిపూడి సత్యనారాయణ, నరిగిరి బాపయ్య, అధికారులు డిపిఎం ఆదియ్య, ఎపిఎం బి.విష్ణుమూర్తి, మహిళా సంఘం అధ్యక్షురాలు చుక్కన రాణి కుమారి, సిసి లు కెవెల్ వి ప్రసాద్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# తక్షణం రైతులకు యూరియా సరఫరా చేయాలి.



- కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు.

**మండపేట . పెన్ పవర్ .ఆగస్టు 25:** రాష్ట్రంలో రైతులకు తక్షణమే యూరియా సరఫరా చేయాలని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు డిమాండ్ చేశారు. విజయవాడ లోని సెక్రటేరియట్ లో రాష్ట్ర అగ్రికల్చర్ డైరెక్టర్ కమీషనర్ ఎస్ . ఢిల్లీరావు ను కలిశారు. తక్షణం రైతులకు యూరియా ను సరఫరా చేయాలనీ కోరుతూ వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు, వైస్ చైర్మన్ ఆర్గనైజేషన్ సింగం రామకృష్ణా రెడ్డి, వైస్ చైర్మన్ రేపాల మోహన రావు, స్టేట్ కోఆర్డినేటర్ మీసాల బాబురావు, ఎన్టీఆర్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యచంద్ర హోమియో వైద్యుడు వరప్రసాదరావు కన్నుమూత



**మండపేట. పెన్ పవర్ .ఆగస్టు 25:** ప్రముఖ హోమియో వైద్యుడు సూర్యచంద్ర హోమియో అధినేత సలాది వరప్రసాదరావు(72) సోమవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఈయన చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. మండపేట పట్టణంలోని పాటిమీద నివాసం ఉంటూ దాదాపు ఐదు దశాబ్దాల క్రితం హోమియో వైద్య రంగంలో అడుగుపెట్టిన ప్రసాదరావు తండ్రి ఆశయాలను పునికి పుచ్చుకుని అతి పిన్న వయసులోనే తన వైద్య ప్రస్థానాన్ని ప్రారంభించారు. ప్రజల పట్ల సేవాభావంతో ఆయన చేసిన కృషి అనేక మందికి ప్రాణాధారంగా నిలిచింది. మండపేట కలువపువ్వు సెంటర్లో స్థాపించిన సూర్యచంద్ర హోమియో స్టోర్ ద్వారా దీర్ఘకాలిక వ్యాధులకు నివారణ చూపి అనేక మంది రోగుల జీవితాల్లో వెలుగులు నింపారు. అనంతరం రామచంద్రపురం, రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో బ్రాంచీలను ప్రారంభించి, హోమియో వైద్యం ద్వారా ఆ ప్రాంతాల ప్రజలకు కూడా ఆరోగ్యరక్షణ కల్పించారు. ఆయన వైద్య సేవలు ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించడమే కాకుండా హోమియో వైద్య రంగానికి మరింత ప్రతిష్ఠను తీసుకొచ్చాయి. వృద్ధాప్యం బారినపడిన తరువాత తన వారసులకు బాధ్యతలు అప్పగించిన ప్రసాదరావు ఆశయాలకు అనుగుణంగా నేటికీ ఆయన వారసులు సూర్యచంద్ర హోమియో సేవలను కొనసాగిస్తున్నారు. ప్రసాదరావు భౌతికకాయాన్ని బంధు మిత్రులు, అభిమానులు సందర్శనార్థం పాటిమీద నివాసంలో ఉంచనున్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మరణం పట్ల రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, గౌతమి హోమియో వైద్యులు చల్లా రవికుమార్, పట్టణ ప్రముఖులు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి, రెడ్డి రాధాకృష్ణ, చుండ్రు శ్రీ వర ప్రకాష్, జిన్నూరి సత్య సాయిబాబా, ఉంగరాల రాంబాబు తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు మేలు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల సిబ్బంది మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ.




**అరకులోయ పెన్ పవర్ 25:** అరకులోయ మండలం కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సోమవారం గిరిజన గ్రామాల్లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు వినాయక మట్టి విగ్రహాలు పంపిణీ చేయడంజరిగిందనీ వివరాలు ఇలా ఉన్నాయి.గద్యగూడ, సిమ్లిగూడ, స్వర్ణయిగూడ, నియాళిగూడ గ్రామాల్లో గిరిజనులకు అవగాహన కలిగిస్తూ పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడిని పూజించాలని ఎన్ఎస్ఎస్ లు పి.నాగబాబు వై.విజయలక్ష్మి ఎం. అనిత కుమారి అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన కలిగిస్తూ మట్టి వినాయక పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ధర్మకోల్ వంటి వాటి వలన జల కాలుష్యం అవుతుందని మట్టి వినాయకుడే పర్యావరణ పరిరక్షణకు దోహదమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్ రాజు బి లచ్చన్న, వికామేశ్వరరావు ,ఎస్ సోంబాబు, ఎస్ సురేష్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**అమలాపురం .పెన్ పవర్ ఆగస్టు 25 :** ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు నిర్వహించారు .

జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని,ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 23 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీ కి విన్నవించుకున్నారు.

# ఎస్ఏఏపి చైర్మన్ ని కలిసిన సత్యేంద్ర



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 25:** ఆంధ్రరాష్ట్ర ఎస్ఏఏపి చైర్మన్ అనిమిని రవి నాయుడుని విజయవాడలోని ఆయన ఆఫీసులో అన్నదేవరపేట గ్రామానికి చెందిన టీడీపీ కొవ్వూరు నియోజకవర్గ యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఈ సందర్భంగా సత్యేంద్ర కొవ్వూరు నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం తదితర విషయాలను చైర్మన్ కి వివరించారు.

# సారా నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

గంగవరం ఎస్సై వెంకటేష్




**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 25:** మండలంలో నాటు సారా తయారీ విక్రయాలు నిర్మూలనకై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు గంగవరం ఎస్సై వెంకటేష్ తెలిపారు. మండలంలోని రాములుదేవపురం కు చెందిన కుంజం అమ్మాజీ 80 ప్యాకెట్లు సుమారు నాలుగు లీటర్ల నాటు సారా తో అదుపులోకి తీసుకోవడం జరిగిందని నిందితురాలను రంపచోడవరం కోర్టులో హాజరుపరచగా 15 రోజుల రిమాండ్ విధించారని ఆయన తెలిపారు. నాటు సారా తయారీ, రవాణా, విక్రయాలపై గ్రామస్తులు సమాచారం అందించాలని కోరారు.

# వినాయక చవితి పందిళ్ళ వద్ద ప్లాస్టిక్ వాడొద్దు.

- ఫ్లెక్సీలు కంటే క్లాత్ బ్యానర్లు శ్రేష్టం.
- కమీషనర్ టివి రంగారావు.



**మండపేట. పెన్ పవర్. ఆగస్టు 25:** వినాయక చవితి పందిళ్ళ వద్ద ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు వాడొద్దని మండపేట మునిసిపల్ కమిషనర్ టీవీ రంగారావు స్పష్టం చేశారు. ఆయా మండపం లో ప్లాస్టిక్ పేపర్ ఫ్లెక్సీ లకు బదులుగా వస్త్రలతో వున్న బ్యానర్ లు వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. వినాయక చవితి సందర్భంగా అన్నదానాలు నిర్వహించే సమయంలో ప్లాస్టిక్ కంచాలు, గ్లాసులు వాడొద్దన్నారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర 2047 లో భాగంగా ప్లాస్టిక్ నిషేదం అమలుచేస్తున్నామన్నారు. మండపేట పురపాలక సంఘ పరిధిలో ఈ నెల 27 నుండి నిర్వహించే గణపతి నవరాత్రులు లకు సంబంధించి పురపాలక సంఘ పరిధిలో వివిధ ప్రదేశాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్లాస్టిక్ తో తయారు చేసిన ఎటువంటి వస్తువులను వాడరాదన్నారు. ప్లాస్టిక్ తో ఉన్న బ్యానర్లకు బదులుగా పర్యావరణహితమైన క్లాత్ తో చేసిన బ్యానర్లు ఏర్పాటు చేయలన్నారు. లేని యడల రూ.2000/-లు జరిమానా విధిస్తామని చెప్పారు.

## యోగ, ధ్యానం సంపూర్ణ ఆరోగ్యానికి సన్మార్గాలు: సంత్ సదానంద్ గిరి బాబా.







**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 25:** యోగ సాధన, ధ్యాన సాధనలు మానవుని సంపూర్ణ ఆరోగ్యానికి సన్మార్గాలని హిమాలయాల గురువు సంత్ సదానంద గిరి బాబా అన్నారు.స్థానిక బ్రహ్మర్షి పితామహ పత్రీజీ వేదికైన పరమేశ్వర పిరమిడ్ ధ్యాన మందిరంలో విశిష్ట సత్సంగం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.హిమాలయాల గురువు సంత్ సదానంద గిరి బాబా ఆధ్వర్యంలో నిర్వహించిన ధ్యానం%-%యోగ సత్సంగం కార్యక్రమంలో భక్తులు, బాల బాలికలుపాల్గొన్నారు. స్థానిక ధ్యాన యోగ స్ప్రిటివల్ సెంటర్ నిర్వాహకుడు శరణ్య శ్రీనివాస్ సారథ్యంలో ఏర్పాట్లు చేశారు. తొలుత స్థానిక పాత బస్టాండ్ వద్ద గల శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో గణనాథుని దర్శనం అనంతరం ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్ పర్సన్ అలమండ సత్యవతి స్వామీజీకి పూలమాలలు వేసి స్వాగతం పలికారు. తదనంతరం మేళతాళాలతో పూర్ణ కుంభంతో మెయిన్ రోడ్ లో ఊరేగింపుగా బాలాజీ చౌక్ సెంటర్ కు చేరుకున్నారు.ఈ సందర్భంగా గిరి బాబా భక్తులతో మాట్లాడుతూ

యోగ సాధన, ధ్యానం లేని జీవితం అసంపూర్ణం అన్నారు. ఇవి రెండూ శరీరానికి శక్తినిస్తాయి, మనస్సుకు ప్రశాంతతను అందిస్తాయి అన్నారు. ధ్యానం చేయడం వల్ల మనశాంతి కలుగుతుంది. స్థానిక శివాలయం చెంతనే ఉన్న స్పిరిట్యువల్ యోగా ధ్యాన కేంద్రంలో గిరి బాబా ప్రసంగిస్తూ యోగాసనాలు చేయడం వలన శరీరం బలంతో పాటు స్థిర చిత్తం ఏర్పడుతుందన్నారు. సాధన, ఏకాగ్రత ఉన్న మనిషి ఏదైనా సాధించగలుగుతాడు అన్నారు. ఈ రెండింటినీ క్రమంగా ఆచరించే వారిలో ఆత్మవిశ్వాసం ద్విగుణీకృతం అవుతుందని, ఆలోచన శక్తి పెరిగి ఆందోళనలు తగ్గుతాయి అన్నారు. రోగ నిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలుగుతారు అని ప్రబోధించారు. యోగా క్రమం తప్పకుండా చేయడం వలన రక్త ప్రసరణ సక్రమం అవుతుంది,నాడీమండలం, కండరాలు దృఢత్వం,ఒత్తిడి, ఆందోళన తగ్గి మనస్సు ప్రశాంతంగా ఉంటూ,ఏకాగ్రత, సృజనాత్మకత పెరుగుతాయి అన్నారు.ఆధ్యాత్మిక చైతన్యం పెరిగి జీవనంలో సమతౌల్యం వస్తుందన్నారు. అనంతరం శరణ్య శ్రీను సుమారు 300 మందికి భోజనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బిర్యానీలు తినడం వల్ల ప్రజలలో ఆరోగ్య సమస్యలకి కారణాలు అవుతున్నాయిఅన్నారు. ప్రకృతిలో దొరికే శాఖాహారం తినడం వల్ల శరీరానికి కావలసిన పోషకాలు అందుతాయని అన్నారు.ఈ మహత్కార్యాన్ని నిర్వహించిన శరణ్య శ్రీను ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో అలమండ చలమయ్య, అలమండ దుర్గాప్రసాద్, యోగా గురువు రాజశేఖర్,పారేపల్లి వెంకటరమణ, వాగు రవి, దలే విజ్జు, తూమురోతు మురళి,నీలి. రాజు, శ్రీలేఖ రాజు, యోగా సభ్యులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలపై కీలక సమావేశం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 25**: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ యొక్క పుట్టినరోజు సెప్టెంబర్ 2న జరగబోయే వేడుకల సందర్భాన్ని పురస్కరించుకుని, జనసేన పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో ముందస్తు ముఖ్య సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కార్యాచరణపై చర్చించారు. అలాగే పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరాన్ని వ్యక్తపరిచారు.సమావేశంలో పాల్గొన్న నేతలు, అభిమానులు మరియు కార్యకర్తలు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని కొనియాడుతూ, ఆయన పుట్టినరోజును ప్రజాసేవకు పునఃప్రేరణగా మలచుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి తమ సేవలను అంకితం చేయాలనే సంకల్పాన్ని ఈ సమావేశం ద్వారా వ్యక్తపరిచారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల సిద్ధార్థ్ మార్క్, సోషల్ మీడియా ఇన్చార్జ్ కొయ్యం ఇమ్మానుయేల్ (సిద్దు),జీకే వీధి పంచాయతీ జనసేన అధ్యక్షుడు గడుతూరి పరమేశ్వరరావు, సంకాడ పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షుడు ఊలం ఈశ్వరరావు, మంచులా పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షుడు కూడ మధు కుమార్, జర్రెల పంచాయితీ జనసేన పార్టీ అధ్యక్షుడు చిక్కుడు అశోక్, లక్కవరపుపేట పంచాయితీ జనసేన పార్టీ అధ్యక్షుడు ఎం కళ్యాణ్ చక్రవర్తి, దామనపల్లి అధ్యక్షుడు మాదల సతీష్, దేవరపల్లి జనసేన అధ్యక్షుడు అడపా పరమేశ్వరరావు, జనసేన నాయకులు గెమ్మెలి నర్సింగ్ రావు,కిల్లో రాంబాబు, మొట్టడం వెంకటేష్,అరడా కోటేశ్వరరావు,పాంగి శ్రీను, వనపల ఈశ్వర్,సుర్ల వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# ద్వారపూడి కాంప్లెక్స్ కుంభకోణం.

- **విచారణ పూర్తి.**
- **ముగ్గురు కార్యదర్శులు ఔట్.**
- **బహిరంగ వేలం కు చర్యలు.**
- **ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఫిర్యాదు తో కదిలిన డొంక.**



**మండపేట . పెన్ పవర్ .ఆగస్టు 25:**మండపేట మండలం ద్వారపూడి వస్త్ర మార్కెట్ కు మంచి ఆదరణ ఉంది. ఇక్కడ సీజన్ ఆన్ సీజన్ అనే తేడా లేకుండా కోట్ల లో వ్యాపారం జరుగుతుంది. ఇక్కడ చిన్న షాప్ ఉంటే జీవితం సెటిల్ అయిపోయినట్లే. దీన్ని ఆసరా గా చేసుకుని గత ప్రభుత్వ హయాంలో ఓవర్ బ్రిడ్జ సమీపంలో పంచాయితీ షాపు లు నిర్మించింది. అడ్డగోలుగా వ్యవహరించింది.

ద్వారపూడి కాంప్లెక్స్ కుంభకోణం పై గతంలో పలు ఆరోపణలు వచ్చాయి. దీనిపై పంచాయితీ రాజ్ ఉన్నత అధికారులు

విచారణ పూర్తి చేశారు.

ముగ్గురు కార్యదర్శులు పై వేటు పడనుందని సమాచారం. గతంలో సొమ్ము లు ఇచ్చిన వారికి కాకుండా తిరిగి నిబంధనలు ప్రకారం

బహిరంగ వేలం కు చర్యలు తీసుకోనున్నారు. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్

ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఫిర్యాదు తో ఈ స్కాం డొంక కదిలింది.

మండపేట మండలం ద్వారపూడి లో పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించిన సుబ్రహ్మణ్యేశ్వర షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో భారీ ఎత్తున అవినీతి చోటుచేసుకుందని అధికారుల విచారణలో వెల్లడైంది. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఫిర్యాదు మేరకు జిల్లా అధికారులు విచారణ చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా రూ 50 వేల నుంచి ఐదు లక్షల వరకు మాత్రమే పంచాయతీ పాలకవర్గం పనులు చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే పంచాయతీ పాలకవర్గం రూ 2 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. వాస్తవానికి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలంటే ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణం గా గుడ్ విల్ ఆక్షన్ నిర్వహించాలి. అక్కడ ఎక్కువ మొత్తం కోడ్ చేసిన వారికే షాప్ లు కేటాయించాలి. వీటన్నిటి నీ తుంగ లో తొక్కి వ్యాపారులు నుండి నేరుగా నగదు వసూలు చేశారు. ఇష్టం వచ్చిన వారికి ఇష్టం వచ్చినట్లు షాప్ లు కేటాయించారు. ఇక్కడే పెద్ద స్కాం చోటుచేసుకుందని ప్రజలు, కొందరు వ్యాపారులు చెబుతున్నారు. కాగా నిర్మాణం పూర్తి చేసి మూడేళ్లయిన నేటికీ ఆ దుకాణాలు వారికి చెందలేదు. 39 దుకాణాలు నిర్మించగా అందులో వంతెన నిర్మాణం సమయంలో తొమ్మిది మంది వ్యాపారులు దుకాణాలు కోల్పోగా వారికి దుకాణ సముదాయంలో ప్రాధాన్యత కల్పించారు. ఇక మిగిలిన 30 మంది వ్యాపారుల వద్ద నుంచి పాలకవర్గం షాప్ నిర్మాణానికి రూ. 6 లక్షల వంతున వసూలు చేశారు. అందులో రూ.4.50 వేలు షాపు నిర్మాణం కోసం కాగా మరో రూ.1.50వేలు పంచాయితీకి డిపాజిట్ గా చూపించారు. ఇది కాకుండా అనధికారికంగా మరి కొంత సొమ్ము మింగరనేది ఆరోపణ. అయితే నిబంధనల మేరకు ఈ పనులకు సంబంధించి టెండర్ పిలిచి ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో జరగాల్సి ఉండగా అవేవీ పాలకవర్గం పాటించలేదని విచారణలో తేలిందనీ తెలుస్తుంది. గతంలో ఇక్కడ పనిచేసిన ఇద్దరు కార్యదర్శులతో పాటు ఒక జూనియర్ అసిస్టెంట్ కూడా పాలకవర్గానికి సహకరించి ఈ అవినీతిలో భాగస్వాములు అయ్యారని విచారణలో వెల్లడైందనీ చెబుతున్నారు. ఇప్పటికే డిపిఓ , డి ఎల్ పి ఓ , డి ఎల్ డి ఓ లు అవినీతిపై దపదపాలుగా విచారణ నిర్వహించి నివేదికను ఉన్నత స్థాయి అధికారులకు అందించారు. నిర్మాణంలో భారీ అవినీతి చోటు చేసుకోవడంతో ముగ్గురు అధికారులపై వేటు తప్పదని విశ్వసనీయ సమాచారం. గతంలో ఇక్కడ పనిచేసిన ఓ కార్యదర్శి ఓ దుకాణాన్ని గిఫ్ట్ గా పొందరని చెబుతున్నారు. 39 షాపులకు సంబంధించి ఎక్కడ రిజర్వేషన్ పాటించలేదనీ దళిత వర్గాల నాయకులు ఆరోపించారు. 39 షాపుల్లో జనరల్ 22 ,బీసీలకు 16 ,ఎస్సీలకు ఒకటి కేటాయించారు. కాగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీలకు 6, ఎస్టీలకు 3, కేటాయించాల్సి ఉంది. ఎస్సీలకు ఒక్క షాపు మాత్రమే కేటాయించి రిజర్వేషన్ను తుంగలో తొక్కారనీ విమర్శలు వస్తున్నాయి. స్థానికేతరులకు దుకాణాలను కేటాయించినట్లు విచారణలో బహిర్గతం అయిందనీ తెల్సింది. బైల ప్రకారం షాపులు కేటాయింపు జరగలేదనీ రికార్డు లు టెంపరింగ్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సిరియస్ గా ఉన్నారు. నిబంధనలు పాటించకుండా వ్యవహారం చేయడం ఇపుడు ఉద్యోగులు కు శాపం గా మారింది.

## కె గంగవరంలో గణేష్ మండపాల నిర్వాహకులతో పోలీసుల సమావేశం.





**గణేష్ మండపాలకు ప్రభుత్వం అనుమతులు తప్పనిసరి.**

**కె గంగవరం పెన్ పవర్ ఆగస్టు 25:**పామర్రు ఎస్సై ఎస్ కె జానీ భాష మాట్లాడుతూ గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే వారు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. సోమవారం పామర్రు పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ఎలాంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదని, సింగిల్ విండో విధానంలోనే అనుమతులు ఇస్తామని తెలిపారు. విగ్రహం ఏర్పాటుచేసే స్థలం ప్రభుత్వానికి సంబంధించినదైతే పంచాయతీ నుంచి, ప్రైవేట్ స్థలమైతే యజమానుల నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు.మండపం వద్ద ఏర్పాటు చేసే విగ్రహం ఎత్తు, విద్యుత్ సరఫరా వంటి వివరాలను పోలీసులకు తెలియజేయాలని సూచించారు. నవరాత్రుల సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించమని నిర్వాహకుల నుండి లిఖితపూర్వకంగా హామీ తీసుకుంటామని తెలిపారు.గణేష్ నిమజ్జనం కోసం కోటిపల్లి గోదావరిలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నందున అందరూ అక్కడే నిమజ్జనం చేసుకోవాలని చెప్పారు. నిమజ్జనం సందర్భంగా ఉపయోగించే వాహనాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, ఊరేగింపులో మద్యం సేవించి పాల్గొనరాదని, ఏవైనా గొడవలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మండపాల వద్ద ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే లౌడ్‌స్పీకర్లు వినియోగించుకోవాలని, అవి ఇతరులకు ఇబ్బంది కలగకుండా తక్కువ శబ్దంతో వినిపించాలన్నారు. బీజేలకు (డీజేలకు) అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమంలో ముందడుగు - సలాది ప్రసన్నకుమార్.







**కె గంగవరం పెన్ పవర్ ఆగస్టు 25:**కె గంగవరం మండలం సత్యవాడకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సలాది ప్రసన్నకుమార్, ముంబైలో ఉద్యోగం చేస్తున్నప్పటికీ తన స్వస్థలం కే. గంగవరం మండలంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది పాఠశాలల్లో "ప్లాస్టిక్ వాడకూడదు" అనే సందేశాన్ని విద్యార్థులకు చేరవేస్తూ, ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమానికి మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు.తాజాగా గంగవరం ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో సమావేశమై, ప్లాస్టిక్ వినియోగం మానుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ – "ప్లాస్టిక్ మన పర్యావరణానికి ప్రధాన ముప్పు. గుడ్డ సంచులు, స్టీల్ బాటిళ్లు వాడటం, వన్-యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా మానేయడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలి. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత" అని పిలుపునిచ్చారు.భవిష్యత్ తరాలకు శుభ్రమైన పర్యావరణాన్ని అందించాలంటే ఈ రోజే చర్యలు తీసుకోవాలి. జిల్లా విద్యాశాఖ సహకారంతో మరిన్ని పాఠశాలల్లో ఈ ప్రచారాన్ని కొనసాగిస్తాను. నా ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమంలో మరింతమంది భాగస్వాములు కావాలని కోరుతున్నాను అన్నారు.ఈ సందర్భంగా ఆయన తన తొలి కార్యక్రమాన్ని కే. గంగవరం ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి గిరజాల వి.ఎస్. సుబ్రహ్మణ్యం, నరజాడ హెచ్‌ఎమ్ ప్రేమకుమార్, ఉపాధ్యాయులు జి. ఏడుకొండలు, కే. శ్రీనివాసరావు, ఎన్. లల్లి, ఏ. లక్ష్మి పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులు పాల్పడుతున్న అధ్యాపకుడి పై బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు.

**పరవాడ ( పెన్ పవర్ ఆగస్టు 25**: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లైంగిక వేధింపులు పాల్పడుతున్న అధ్యాపకుడిపై ఓ బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన విద్యాశాఖలో అలజడి సృష్టించింది. కెమిస్ట్రీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ అనే అధ్యాపకుడు తరచూ ఓ బాలికను లైంగికంగా వేధిస్తున్నాడని రెండు రోజుల క్రితం పరవాడ పోలీసులకు ఫిర్యాదు అందింది. అధ్యాపకుడు ప్రవర్తన పై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాలికల పట్ల ఆ అధ్యాపకుడు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతర కరంగా ఉందని పోలీసుల విచారణలో తేలింది. ఓ మహిళ హోం మంత్రిగా ఉన్న రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరగటం పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు . ఈ ఘటనను మహిళా సంఘాలు ఖండించాయి. నిందితుడిని కఠినంగా శిక్షించకపోతే ఆందోళనకు సిద్ధమవుతామని మహిళా సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పరవాడ సిఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో కేసు విచారణ జరిపిన ఎస్సై లక్ష్మి ఫోక్సో చట్టం కింద నిందితుని పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.నిందితుడును అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు సీఐ మల్లికార్జునరావు తెలిపారు. కాగా పోలీస్ స్టేషన్కు కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ కళాశాలలో ఇలాంటి ఘటన జరగడం స్థానికంగా సంచలనం కలిగిస్తుంది. ఈ ఘటనపై కూటమి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుడుని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖను విద్యార్థిని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## బీసీసీఐతో చేతులు కలపనున్న కొత్త కంపెనీ..

# టీమిండియాకు స్పాన్సర్ దొరికేసినట్టే



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టు స్పాన్సర్ డ్రీమ్11కు బీసీసీఐ సోమవారం (ఆగస్టు 25) గుడ్ బై చెప్పింది. కేంద్ర ప్రభుత్వం 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్ లైన్ గేమింగ్ బిల్లు 2025'కు ఆమోదం తెలపడంతో రియల్ మనీ గేమ్స్ బ్యాన్ కావడమే ఇందుకు కారణం. బీసీసీఐ, డ్రీమ్11 మధ్య సంబంధాలు పూర్తిగా తెగిపోయాయాయని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా ధృవీకరించారు. జులై 2023 నుంచి టీమిండియా లీడ్ స్పాన్సర్?గా డ్రీమ్11 కొనసాగుతోంది. బీసీసీఐతో చేసుకున్న కాంట్రాక్టు ప్రకారం 2023 నుంచి 2026 వరకూ టీమిండియా లీడ్ స్పాన్సర్?గా డ్రీమ్11 కొనసాగాల్సి ఉన్నప్పటికీ అది సాధ్యం కాలేదు. డ్రీమ్ 11 నుంచి విడిపోవడంతో ఆసియా కప్ ముందు భారత క్రికెట్ జట్టు కొత్త స్పాన్సర్ షిప్ ను వెతుక్కోవాల్సిన పరిస్థితి. డ్రీమ్11 నిష్క్రమణ తర్వాత రెండు కంపెనీలు బీసీసీఐతో చేతులు కలిపేందుకు సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. టయోటా మోటార్ కార్పొరేషన్, ఫిన్‌టెక్ స్టార్టప్ భారత క్రికెట్ జట్టుకు స్పాన్సర్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు రిపోర్ట్స్ చెబుతున్నాయి. టయోటా మోటార్ కార్పొరేషన్ కంపెనీ దాదాపు టీమిండియాకు కొత్త స్పాన్సర్ కావడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ఆసియా కప్ కోసం డ్రీమ్ 11 ఉన్న లోగోలను ఇప్పటికే టీమిండియా జెర్సీలపై ముద్రించినా వాటిని కాంటినెంటల్ ఛాంపియన్‌షిప్ కోసం ఉపయోగించదని తెలుస్తోంది.

దేశంలోని ఏ చట్టం అనుమతించని ఏ పనిని బీసీసీఐ చేయదని.. దేశంలో అమలు చేయబడిన ఏ చట్టాలను బోర్డు ఉల్లంఘించదని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా చెప్పుకొచ్చారు. 358 కోట్లకు బీసీసీఐతో డ్రీమ్11 కాంట్రాక్టు కుదుర్చుకుంది. అయితే.. ఆన్ లైన్ గేమింగ్ యాక్ట్ అమల్లోకి రావడంతో ఒక ఏడాది మిగిలి ఉండగానే డ్రీమ్11కు బీసీసీఐ గుడ్ బై చెప్పాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. 2023లో బీసీసీఐతో రూ. 358 కోట్ల రూపాయల ఒప్పందంతో %దీజీఖ% నుండి డ్రీమ్11 స్పాన్సర్‌గా బాధ్యతలు స్వీకరించింది.

## తొలి రౌండ్‌లోనే ఓడిన మాజీ ఛాంపియన్.. కోపంతో రాకెట్ విరగ్గొట్టిన మెద్వెదేవ్

**హైదరాబాద్ పెన్ పవర్:** రష్యన్ టెన్నిస్ ఆటగాడు డేనియల్ మెద్వెదేవ్ కు టెన్నిస్ లో కష్టకాలం కొనసాగుతోంది. ఏడాదికాలంగా గ్రాండ్ స్లామ్స్ టోర్నీల్లో దారుణంగా విఫలమవుతున్న ఈ రష్యన్ స్టార్ ఆటగాడికి యూఎస్ ఓపెన్‌లో బిగ్ షాక్ తగిలింది. తొలి రౌండ్‌లోనే ఓడిపోయి ఇంటిదారి పట్టాడు. భారత కాలమాన ప్రకారం సోమవారం (ఆగస్టు 25) ఫ్రాన్స్ ప్లేయర్ బెంజమిన్ బోంజీ చేతిలో ఐదు సెట్ల థ్రిల్లర్‌లో ఓడిపోయాడు.

3 గంటల 45 నిమిషాల పాటు సాగిన ఈ బ్లాక్ బస్టర్ పోరులో 6-3, 7-5, 6-7(5), 0-6, 6-4తో మెద్వెదేవ్ పై బోంజీ విజయం సాధించాడు.

మెద్వెదేవ్ ఈ ఏడాది జరిగిన గ్రాండ్ స్లామ్స్ లో తొలి రౌండ్ లో ఓడిపోవడం వరుసగా ఇది మూడోసారి. అంతకముందు ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్ లోనూ తొలి రౌండ్ లోనే నిష్క్రమించాడు. సీజన్ తొలి గ్రాండ్ స్లామ్ లో తొలి రౌండ్ లో గెలిచినా రెండో రౌండ్ లో ఇంటిదారి పట్టాడు. 2021లో యూఎస్ ఓపెన్ ఛాంపియన్ గా నిలిచిన ఈ రష్యన్ స్టార్ ఆ తర్వాత మాత్రం ఆ జోరును కొనసాగించలేకపోయాడు. తొలి రెండు సెట్స్ ఓడిపోయిన తర్వాత సహనాన్ని కోల్పోయిన మెద్వెదేవ్ తన రాకెట్ విరగొట్టాడు. మొదటి రెండు సెట్‌లను 3-6, 5-7 తేడాతో కోల్పోయినా మూడు, నాలుగు సెట్ లను గెలిచి కంబ్యాక్ ఇచ్చాడు. మ్యాచ్




పాయింట్‌ను సేవ్ చేసి టైబ్రేకర్ లో మూడో సెట్ గెలవడం విశేషం. నిర్ణయాత్మకమైన ఐదో సెట్ లో మాత్రం ఆధిక్యంలో ఉండి కూడా మ్యాచ్ చేజార్చుకున్నాడు. నాలుగు సార్లు ఛాంపియన్, 24 గ్రాండ్ స్లామ్స్ ఛాంపియన్ నోవాక్ జొకోవిచ్ తొలి రౌండ్ ను అలవోకగా అధిగమించాడు. 6-1,7-6,6-2 తో టీన్ పై విజయం సాధించాడు.

# టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి డ్రీమ్11 ఔట్..

# అధికారికంగా ప్రకటించిన బీసీసీఐ

- టీమిండియా టైటిల్ స్పాన్సర్‌షిప్ నుంచి వైదొలగిన డ్రీమ్11
- కొత్త ఆన్‌లైన్ గేమింగ్ చట్టం ప్రభావంతో ఈ కీలక నిర్ణయం
- డ్రీమ్11తో బంధం ముగిసిందని ధ్రువీకరించిన బీసీసీఐ
- భవిష్యత్తులో ఇలాంటి సంస్థలతో ఒప్పందాలు ఉండవని స్పష్టీకరణ
- త్వరలోనే కొత్త స్పాన్సర్ కోసం టెండర్ పిలుస్తామన్న బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతిష్ఠాత్మక ఆసియా కప్ టోర్నమెంట్‌కు కేవలం రెండు వారాల సమయం ఉండనగా భారత క్రికెట్ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. జట్టు టైటిల్ స్పాన్సర్‌గా ఉన్న ప్రముఖ ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్ డ్రీమ్11, బీసీసీఐతో తన ఒప్పందాన్ని అధికారికంగా రద్దు చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ఆమోదించిన "ఆన్‌లైన్ గేమింగ్ (ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్) బిల్లు, 2025" కారణంగానే ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పరిణామంపై బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా సోమవారం స్పందించారు. కొత్త ఆన్‌లైన్ గేమింగ్ చట్టం అమల్లోకి రావడంతో డ్రీమ్11తో తమ భాగస్వామ్యాన్ని ముగిస్తున్నట్లు ఆయన ధ్రువీకరించారు. "భవిష్యత్తులో ఇలాంటి సంస్థలతో బీసీసీఐ ఎలాంటి ఒప్పందాలు చేసుకోకుండా జాగ్రత్త పడుతుంది. త్వరలోనే కొత్త స్పాన్సర్ కోసం టెండర్ ప్రకటన ఇస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో ప్రస్తుతం భారత జట్టుకు టైటిల్ స్పాన్సర్ లేకుండా పోయింది.

గతేడాది జులైలో బైజూస్ స్థానంలో డ్రీమ్11, రూ.358 కోట్ల విలువైన మూడేళ్ల ఒప్పందంతో టీమిండియా ప్రధాన స్పాన్సర్‌గా బాధ్యతలు చేపట్టింది. ప్రస్తుతం యూఏఈలో జరగనున్న ఆసియా కప్‌కు సమయం తక్కువగా ఉండటంతో, భారత జట్టుకు కొత్త స్పాన్సర్ కోసం బీసీసీఐ త్వరలోనే టెండర్లను ఆహ్వానించనుంది.

# క్యూట్ హీరోయిన్ తెలుగులో ఎప్పుడు..?

మలయాళ స్టార్ డైరెక్టర్ ప్రియదర్శన్ కూతురు కళ్యాణి ప్రియదర్శన్ హీరోయిన్ గా తన టాలెంట్ చూపిస్తుంది. తనకు నచ్చిన పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తుంది అమ్మడు. ప్రస్తుతం ఆమె లోక సినిమాతో ఈ నెల చివరన వస్తుంది. ప్రేమలు హీరో నెస్లన్ తో కలిసి కళ్యాణి ప్రియదర్శన్ చేసిన ఈ లోక సినిమాను డామినిక్ అరుణ్ డైరెక్ట్ చేశారు. ఈ సినిమాను వేఫారర్ ఫిలిమ్స్ బ్యానర్ లో దుల్కర్ సల్మాన్ నిర్మించారు.

**కొత్త లోక టైటిల్ తో..**

ఆగస్టు 28న ఈ సినిమా మలయాళంలో రిలీజ్ అవుతుండగా ఈ సినిమాను అదే రోజు తెలుగులో కూడా రిలీజ్ చేస్తున్నారు. తెలుగులో కొత్త లోక టైటిల్ తో ఈ మూవీని రిలీజ్ చేస్తున్నారు. తెలుగులో ఈ మూవీని సితార బ్యానర్ రిలీజ్ చేస్తుంది. ఫిమేల్ సెంట్రిక్ సినిమాగా వస్తున్న కొత్త లోక మీద హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. మలయాళ సినిమాలు ఎప్పుడూ కొత్త కంటెంట్ తో సినిమాలు చేస్తారు. ఐతే ఈ కొత్త లోక కూడా కొత్త ప్రయత్నమే అని అంటుంది అమ్మడు. కొత్త లోకాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ని పలకరిస్తుంది కళ్యాణి. అమ్మడు అంతకుముందు అఖిల్ తో హలో, సాయి ధరం తేజ్ తో చిత్రలహరి సినిమాలు చేసింది. ఆ తర్వాత ఎందుకో అమ్మడు తెలుగులో సినిమాలు చేయలేదు. ఆఫర్లు రాలేదా లేదా వచ్చినా కూడా కళ్యాణి చేయనని అన్నదా అని తెలియదు కానీ కళ్యాణి ప్రియదర్శన్ మాత్రం తెలుగులో అసలు కనిపించట్లేదు.

**మోహన్ లాల్, ప్రియదర్శన్ బెస్ట్ ఫ్రెండ్స్..**

కొత్త లోక సినిమా ప్రమోషన్స్ కి ఇక్కడికి వస్తే మాత్రం కచ్చితంగా తెలుగులో నటించే విషయంపై ఆమెని నెటిజెన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తారని చెప్పొచ్చు. లోక ఇంటర్వ్యూలో తనకు



ప్రణవ్ మోహన్ లాల్ బెస్ట్ ఫ్రెండ్ అని.. మా గురించి ఎవరేం అనుకున్నా కూడా మా ఇద్దరికి ఒకరంటే ఒకరం బాగా తెలుసు మాకు ఎలాంటి ఇబ్బంది లేదని అంటుంది కళ్యాణి.

ప్రణవ్ తో కలిసి కళ్యాణి హృదయం సినిమా చేసింది. ఆ సినిమా మలయాళంలో సూపర్ హిట్ అందుకుంది. మోహన్ లాల్, ప్రియదర్శన్ బెస్ట్ ఫ్రెండ్స్ అవ్వడంతో ప్రణవ్, కళ్యాణిలు కూడా మంచి ఫ్రెండ్స్ అయ్యారు. హృదయం సినిమాలో వీరిద్దరి కెమిస్ట్రీ చాలా బాగుంటుంది. కళ్యాణి ప్రియదర్శన్ డబ్బింగ్ సినిమా కొత్త లోక్ తెలుగు ఆడియన్స్ ని ఏమేరకు ఇంప్రెస్ చేస్తుందో చూడాలి. రీసెంట్ గా వచ్చిన ప్రమోషనల్ టీజర్ అయితే సినిమాపై మంచి హైప్ పెంచింది. కళ్యాణి ఈ ప్రాజెక్ట్ క్లిక్ అయితే ఇదే రూట్ లో మరిన్ని సినిమాలు చేసే ఛాన్స్ ఉంటుంది.







On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com